స్కాన్ చేయండి

www.vaarthavedhikasurya.com

PRGI NO:- TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి | సంపుటి: 2 | సంచిక: 133 | గురువారం, అక్టోబర్ 1, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి | పేజీలు: 8 | వెల: 5-00 |
|---|---|---|---|---|---|---|
| YADADRI BHUVANAGIRI | VOLUME : 2 | ISSUE : 133 | THURSDAY, OCTOBAR 1, 2026 | EDITOR : POLOJU SRINIVASA CHARY | PAGES : 8 | RS : 5-00 |


## అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్

- ఈసీపై 'ఇండియా' కూటమి సమరశంఖం..
- దేశవ్యాప్త ఆందోళనలకు కూటమి పిలుపు
- అక్టోబర్ 6న విపక్ష ఎంపీల ప్రదర్శన..
- కూటమి ఉద్యమ కార్యాచరణ ఖరారు
- మరోవైపు ఈసీ పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో'
- సీజేపీ వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే ప్రకటన

2 లో..



# గజ్వేల్ గడీ కూల్చినట్లే సిరిసిల్ల గడీని కూల్చేస్తాం

సిరిసిల్ల, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య):

గజ్వేల్ గడీ కూల్చినట్లే ఈసారి సిరి సిల్ల గడీని నేలమట్టం చేద్దామని కాంగ్రెస్ కార్యకర్తలు, ప్రజలకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. బుధవారం సిరిసిల్ల పట్టణంలో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో ఆయన పాల్గొన్నారు. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, కేసీఆర్ కుటుంబంపై సీఎం తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. గరుడ పక్షి దెబ్బ కాకి పిల్లకు ఏం తెలుసని ఎద్దేవా చేశారు. అమెరికా హోటళ్లలో ప్లేట్లు కడిగిన వ్యక్తికి తన విలువ ఎలా తెలుస్తుందని ఘాటుగా స్పందించారు. ఫామ్‌హౌస్‌లలో నిద్రపోయిన వారికి తన గురించి బాగా తెలుసని వ్యాఖ్యానించారు. సిరిసిల్ల నియోజకవర్గ ప్రజలు కాంగ్రెస్ కు ఒక్క అవకాశం ఇవ్వాలని సీఎం విజ్ఞప్తి చేశారు. గత రెండున్నరేళ్ల పాలనలోనే సిరిసిల్ల అభివృద్ధికి రూ.1,500 కోట్లు కేటాయిం చామని చెప్పారు. రాబోయే ఎన్నికల్లో సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరేసిన నాయకుడిని మంత్రివ ర్గంలోకి తీసుకుంటానని ముఖ్యమంత్రి సంచలన ప్రకటన చేశారు. గత పదేళ్ల పాలనలో బీఆరఎస్ నాయకులు ప్రజలకు ఏమీ చేయకుండా టీవీ ఛానళ్లు, పత్రికలు, ఫామ్‌హౌస్‌లు, స్టార్ హోటళ్లు మాత్ర మే సంపాదించుకున్నారని రేవంత్‌రెడ్డి ధ్వజమెత్తా రు. కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ఎందుకు పూర్తి చేయలేకపోయారని ప్రశ్నించారు. టెండర్లు వేసి కేవలం కమీషన్లు దండుకోవడానికే ప్రాధాన్యత ఇచ్చారని మండిపడ్డారు. చివరకు ఆడబిడ్డలకు ఇచ్చే బతుకమ్మ చీరల్లోనూ కమీషన్లు కొట్టి తిన్నారని తీవ్ర పదజాలంతో విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు 'పుట్టింటి సారె' ద్వారా నాణ్య మైన చీరలను అందిస్తూ సంక్షేమాన్ని పరుగులు పెట్టిస్తున్నామని పేర్కొన్నారు.శాసనసభ స్పీకర్‌గా ఉన్న దళిత బిడ్డ గడ్డం ప్రసాద్‌ను 'అధ్యక్షా' అని పిల వాల్సి వస్తుందనే అహంకారంతోనే కేసీఆర్ అసెం బ్లీకి రావడం లేదని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ఎర్ర వెల్లి ఫామ్ హౌస్ ముందు దళితులు డప్పు కొడితే ఆ స్థలాన్ని పసుపు నీళ్లతో కడిగించారని, ఇది తీవ్రమైన అవమానమని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్‌ను బహిష్కరించే వరకు సమాజం వదలదని హెచ్చరించారు. ఎర్రవెల్లి భూ ఆక్రమణలతో పాటు కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు, సంతోష్‌రావ్ అక్రమ ఆస్తుల లెక్కలు తేలుస్తామని, డెక్కన్ స్టార్ హోటల్స్ తదితర ఆస్తుల వివరాలను అసెంబ్లీలో సమయం చాలక దాచామని, త్వరలోనే పార్ట్-2 పేరుతో ప్రజల ముందు పెడతామని సీఎం స్పష్టం చేశారు. సిరిసిల్ల గడ్డపై కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసే నాయకుడిని కేబినెట్ బెర్త్ కన్ఫార్మ్ అంటూ ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగరేయాలని కాంగ్రెస్ కార్యకర్తలకు సీఎం పిలుపునిచ్చారు. సిరిసిల్ల గడీల మీద గురిపెడదాం.. ఫిరంగులమై పేలుదాం అంటూ కార్యకర్తల్లో జోష్ నింపేలా వ్యాఖ్యలు చేశారు. గతంలో గజ్వేల్ గడీ విషయంలో తాము చెప్పినది చేసి చూపించామని.. ఇప్పుడు సిరిసిల్ల పై దృష్టి పెట్టామని రేవంత్ రెడ్డి అన్నారు. సిరిసిల్లలో కాంగ్రెస్ జెండా ఎగురవేసే నాయకుడికి మంత్రి పదవి ఇస్తానని రేవంత్‌రెడ్డి ప్రకటించడం ఆసక్తికరంగా మారింది. బీఆరఎస్‌లో కుటుంబ సభ్యులకు కీలక పదవులు దక్కాయని.. కాంగ్రెస్‌లో మాత్రం పార్టీ కోసం పనిచేసిన సాధారణ కార్యకర్తలు, నాయకులకు కూడా అవకాశాలు లభిస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. గత 10 ఏళ్ల బీఆరఎస్ పాలనలో సిరిసిల్ల సమస్యలకు నిలయంగా మారిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. ముఖ్యంగా చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ గత ప్రభుత్వం వారి ఇబ్బందులను పరిష్కరించలేకపోయిందని విమర్శించారు. నేత కార్మికుల ఆత్మహత్యలు, ఉపాధి కోసం



గల్ఫ్ దేశాలకు వలసలు వంటి అంశాలపై ఆయన ప్రశ్నలు సంధించారు. కేసీఆర్ కుటుంబం సిరిసిల్ల ప్రజల గురించి ఏనాడైనా ఆలోచించిందా అని ప్రశ్నించిన సీఎం రేవంత్ రెడ్డి.. తెలంగాణ ఉద్యమం, ప్రజల ఓట్లను రాజకీయంగా ఉపయోగించుకుని ఆస్తులు కూడబెట్టుకున్నారని ఆరోపించారు. కేసీఆర్ కుటుంబానికి చెందిన ఆస్తులపై కూడా ఆయన పలు విమర్శలు చేశారు. సిరిసిల్ల ఎమ్మెల్యేగా కేటీఆర్ 2009 నుంచి వరుసగా ఎన్నికవుతున్న విషయాన్ని ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి.. ఇంతకాలం ప్రాతినిధ్యం వహించినప్పటికీ నియోజకవర్గంలోని నేత కార్మికుల సమస్యలు ఎందుకు పూర్తిగా పరిష్కారం కాలేదని ప్రశ్నించారు. కేటీఆర్ అమెరికా నుంచి వచ్చి సిరిసిల్ల ఎమ్మెల్యే టికెట్ పొందారని రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. కేటీఆర్‌పై విమర్శలు చేస్తూ వ్యక్తిగత వ్యాఖ్యలు కూడా చేశారు. ఫామ్‌హౌస్‌లు, ఫారిన్ లైఫ్ వంటి అంశాలను ప్రస్తావిస్తూ బీఆరఎస్ నేతలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. బీఆరఎస్ ప్రభుత్వ హయాంలో బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలోనూ అవినీతి జరిగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కరీంనగర్ కలెక్టరేట్ నిర్మాణం ఎందుకు పూర్తికాలేదని కేటీఆర్‌ను ప్రశ్నించారు. టెండర్లు, కమీషన్ల విషయంలో గత ప్రభుత్వంపై ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పుట్టింటి సారె పేరుతో ఆడబిడ్డలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. సంక్షేమంతో పాటు అభివృద్ధికి కూడా తమ ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని వివరించారు. సిరిసిల్ల చేనేత, నేత కార్మికుల సమస్యలను ప్రస్తావిస్తూ బీఆరఎస్ 10 ఏళ్ల పాలనలో రూ.2,234 కోట్లు ఖర్చు చేస్తే.. తమ ప్రభుత్వం రెండున్నరేళ్ల కాలంలో రూ.1,731 కోట్లు ఖర్చు చేసిందని తెలిపారు. సిరిసిల్ల జిల్లాకు కూడా తమ ప్రభుత్వం భారీగా నిధులు కేటాయించిందని పేర్కొన్నారు.ఇదే.. సిరిసిల్ల సభలో ఎమ్మెల్సీ ఎన్నికలను కూడా రేవంత్ రెడ్డి ప్రస్తావించారు. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిని ఎమ్మెల్సీగా మండలికి పంపాలని ఆయన కోరారు. సిరిసిల్ల నుంచి కాంగ్రెస్‌కు బలమైన నాయకత్వాన్ని తయారు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకురావడమే లక్ష్యంగా సీఎం రేవంత్‌రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ కలిసి పనిచేస్తారని ఆయన పేర్కొన్నారు. సిరిసిల్ల పర్యటనలో అభివృద్ధి కార్యక్రమాలతో పాటు బీఆరఎస్‌పై రాజకీయంగా కూడా సీఎం రేవంత్‌రెడ్డి తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. కేటీఆర్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో కాంగ్రెస్ బలపడటమే లక్ష్యంగా ఆయన చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం తాను ఎన్నిసార్లైనా ఢిల్లీ వెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రానికి నిధులు, అభివృద్ధి కోసం కేంద్ర మంత్రులను కలవాల్సి ఉంటున్నారు. రాష్ట్రంలోని దాదాపు పదిన్నర లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులు, 4 కోట్ల ప్రజలకు సేవలు అందిస్తూ ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య బలమైన వారధులుగా ప్రభుత్వ ఉద్యోగులు నిలుస్తున్నారని కొనియాడారు. జిల్లా పర్యటనలో భాగంగా బుధవారం నాడు ఆయన నూతనంగా నిర్మించిన కరీంనగర్ కలెక్టరేట్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం నిర్వహించిన అధికారుల సమీక్షా సమావేశంలో మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి, ప్రభుత్వ సంక్షేమ ఫలాలు నిజమైన పేదలకు చేరాలంటే ఉద్యోగుల కష్టపడే తత్వమే కీలకమని స్పష్టం చేశారు.జిల్లా కలెక్టరేట్‌కు సమస్యలతో వచ్చే ప్రజలను సొంత కుటుంబ సభ్యుల్లా భావించి వారికి సాయం అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రాజకీయాలు కేవలం ఎన్నికల సమయానికే పరిమితమని, మిగిలిన సమయాల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసి పనిచేయాలన్నారు. కరీంనగర్‌లో నిర్వహించిన ఈ సమీక్షా సమావేశంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్, రాష్ట్ర మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ప్రభుత్వ ఉద్యోగుల సహకారంతో ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని.. మంచి పేరు వచ్చినా, చెడ్డ పేరు వచ్చినా ఉద్యోగుల వల్లేనని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో కేవలం 3 శాతం మంది ఉద్యోగులు 97 శాతం ఉన్న ప్రజలకు సేవ చేయడం ఎంతో శ్రమతో కూడుకున్న పని అన్నారు. ప్రజల్లో ప్రభుత్వానికి మంచి పేరు రావాలంటే ఉద్యోగుల పనితీరుపైనే ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఉద్యోగులు నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం సరిగా పనిచేయడం లేదనే భావన ప్రజల్లోకి వెళ్తుందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల కోసం ఎన్ని చట్టాలు చేసినా, ఎన్నెన్ని నిధులు కేటాయించినా వాటిని క్షేత్రస్థాయిలోకి చేరవేయాల్సింది ఉద్యోగులేనని గుర్తుచేశారు. నూతనంగా ప్రారంభించిన కలెక్టరేట్ కార్యాలయం పేద ప్రజల సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించడానికి ఉపయోగపడాలని సూచించారు. అనంతరం సీఎం రేవంత్ రెడ్డి రాజన్న సిరిసిల్ల జిల్లా పర్యటనకు వెళ్లారు. సీఎం పర్యటన నేపథ్యంలో జిల్లాలో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు.

## నేడు తెలంగాణ కేబినెట్ సమావేశం

హైదారాబాద్, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం నేడు జరగనుంది. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ తెలంగాణ రాష్ట్ర సచివాలయంలోని 6వ అంతస్తులో ఈ కేబినెట్ భేటీ నిర్వహించనున్నారు. ఇది ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో జరుగుతున్న 37వ మంత్రివర్గ సమావేశం కావడం విశేషం. ఈ అత్యున్నత స్థాయి సమావేశంలో రాష్ట్ర అభివృద్ధికి సంబంధించిన పలు ముఖ్యాంశాలపై సుదీర్ఘంగా చర్చించనున్నట్లు తెలుస్తోంది. ప్రధానంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా చేపట్టిన ఆరు గ్యారెంటీల్లోని ముఖ్యమైన సంక్షేమ పథకాల అమలు తీరును సమీక్షించనున్నారు. ముఖ్యంగా ఎంతోమంది ఎదురుచూస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పంపిణీకి సంబంధించిన కీలక నిర్ణయాలు తీసుకునే అవకాశం ఉందని సమాచారం. దరఖాస్తు చేసుకున్న పేదలు, అర్హులందరికీ త్వరగా లబ్ధి చేకూర్చేలా స్పష్టమైన మార్గదర్శకాలను ఈ కేబినెట్ భేటీలో ఖరారు చేయనున్నారు. వీటితో పాటు రాష్ట్ర ఆర్థిక పరిస్థితి, ఆదాయ మార్గాలు, రాబోయే రోజుల్లో కొత్తగా చేపట్టాల్సిన ప్రాజెక్టులు తదితర అంశాలపై కూడా మంత్రులు సమాలోచనలు చేయనున్నారు. వ్యవసాయ రంగంలో రైతులకు అందించాల్సిన సాయం, పెండింగ్ బకాయిలపై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పాలనను మరింత వేగవంతం చేసే దిశగా సీఎం రేవంత్ రెడ్డి తన మంత్రివర్గ సహచరులకు స్పష్టమైన దిశానిర్దేశం చేస్తారని భావిస్తున్నారు. పాలిటెక్నిక్?లను స్కిల్ ?యూనివర్సిటీలో విలీనానికి సంబంధించి కేశవరావు కమిటీ ఇచ్చిన నివేదికపై మంత్రిమండలిలో చర్చించి నిర్ణయం తీసుకొనే అవకాశం ఉంది. నిషేధిత భూముల జాబితా నుంచి ఊరట కలిగించే అంశాలు, నూతన చేయూత పెన్షన్లు, రాజీవ్ యువ వికాసం, హైదరాబాద్ మెట్రో, మూసీ ప్రాజెక్టు, ఆరఆరఆర్, ఇందిరమ్మ చీరల పంపిణీపై కూడా చర్చ జరిగే అవకాశముంది. కాళేశ్వరం ప్రాజెక్టు బ్యారేజీల పునరుద్ధరణ, సాగునీటి ప్రాజెక్టుల భూసేకరణ, అంచనాల సవరణపై కేబినెట్ సమాలోచనలు చేయనున్నట్లు తెలుస్తోంది. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ మరింత జాప్యమయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఖాళీగా ఉన్న 3 మంత్రి పదవులను భర్తీ చేయడంతో పాటు కొన్ని మార్పులు చేర్పులు ఉంటాయనే ప్రచారం చాలా కాలంగా జరుగుతోంది. అయితే ఈ ఏడాది చివరి వరకు విస్తరణ ఉండే అవకాశం లేదని, గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీల ఎన్నిక దాకా కూడా వెళ్లవచ్చని విశ్వసనీయవర్గాల సమాచారం. జరగబోయే కేబినెట్ విస్తరణ, మార్పులు, చేర్పులతో ఎన్నికల టీంగా ఉండాలనే అభిప్రాయంతో కాంగ్రెస్ హైకమాండ్, సీఎం రేవంత్‌రెడ్డి ఉన్నట్లు తెలుస్తోంది. కేబినెట్?లో మొదటి నుంచి రెండు స్థానాలు ఖాళీగా ఉన్నాయి. ఇటీవల కొండా సురేఖను మంత్రి పదవి నుంచి తొలగించడంతో ఖాళీల సంఖ్య మూడుకు పెరిగింది.

## మళ్లీ కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారు

హైదారాబాద్, (వార్త వేదిక సూర్య):

వచ్చే అసెంబ్లీ ఎన్నికలపై తెలంగాణ రాజకీయాల్లో ఇప్పటి నుంచే చర్చ మొదలైంది. ఈ నేపథ్యంలో బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు ఆసక్తికరంగా మారాయి. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని.. మరోసారి బీఆరఎస్ అధికారంలోకి వస్తే తన తండ్రి, పార్టీ అధినేత కేసీఆర్ ముఖ్యమంత్రి అవుతారని కేటీఆర్ స్పష్టం చేశారు. కొచ్చిలో జరిగిన ఇండియా టుడే కాన్క్లేవ్ సౌత్ 2026లో ఆయన తెలంగాణ రాజకీయాలు, బీఆరఎస్ భవిష్యత్తు, బీజేపీతో పొత్తు, డీలిమిటేషన్, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై మాట్లాడారు. తాను ప్రధాన రాజకీయ పార్టీకి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఉన్నందున వచ్చే ఎన్నికల్లో సీఎం అభ్యర్థి మీరేనా అని అడిగిన ప్రశ్నకు కేటీఆర్ స్పష్టంగా సమాధానం ఇచ్చారు. తాను ముఖ్యమంత్రి అభ్యర్థిని కాదని చెప్పారు. 2 ఏళ్ల తర్వాత కేసీఆర్ మళ్లీ ముఖ్యమంత్రి అవుతారని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అసంతృప్తి పెరుగుతోందని కేటీఆర్ పేర్కొన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో బీఆరఎస్ స్వల్ప తేడాతో అధికారాన్ని కోల్పోయిందని చెబుతూ.. ప్రస్తుతం ప్రజలు గత బీఆరఎస్ ప్రభుత్వాన్ని, ముఖ్యంగా కేసీఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎన్నికల హామీలను ప్రస్తావిస్తూ అనే 3 పదాలను కేటీఆర్ ఉపయోగించారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలపై ప్రజలు పునరాలోచన చేస్తున్నారని.. పశ్చాత్తాపం వ్యక్తం చేస్తున్నారని.. భవిష్యత్తులో తిరుగుబాటు వస్తుందని ఆయన తన రాజకీయ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ క్రమంలోనే తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో బీఆరఎస్, బీజేపీ మధ్య పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై కూడా కేటీఆర్ స్పందించారు. రెండు పార్టీల సిద్ధాంతాలు పరస్పరం పూర్తిగా భిన్నంగా ఉన్నాయని.. తాము బీజేపీతో పొత్తు పెట్టుకునే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. బీఆరఎస్ 26 ఏళ్ల చరిత్రలో బీజేపీతో పొత్తు పెట్టుకోలేదని కేటీఆర్ గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర సమితి (టీఆరఎస్) పేరును భారత రాష్ట్ర సమితి (బీఆరఎస్)గా మార్చినప్పటికీ పార్టీ సిద్ధాంతంలో ఎలాంటి మార్పు రాలేదన్నారు. పార్టీ డీఎనఏ మారలేదని.. అందువల్ల సిద్ధాంతం కూడా మారలేదని వ్యాఖ్యానించారు.

# అక్టోబర్ 2 నుంచి 'సేవ్ డెమోక్రసీ' మార్చ్



న్యూఢిల్లీ: ఓటరు జాబితా సవరణలో జరిగిన అక్రమాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్త ఆందోళనలకు ఇండియా కూటమి సిద్ధమైంది. ఈ మేరకు ఢిల్లీలో నిర్వహించిన సమావేశంలో ఉద్యమ కార్యాచరణను ఖరారు చేసింది. యువత, ఎన్జీవోలను కలుపుకుని అక్టోబర్ 2 నుంచి 8 వరకు ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రలు చేపట్టనున్నారు. అలాగే జిల్లా మేజిస్ట్రేట్ కార్యాలయాల ఎదుట ఆందోళనలు చేయనున్నారు. అక్టోబర్ 6న విపక్ష ఎంపీలంతా ఎన్నికల సంఘం కార్యాలయం వరకు ర్యాలీగా చేపట్టనున్నారు. అక్టోబర్ రెండో వారంలో ప్రతిపక్ష నేతలంతా రాష్ట్రపతిని కలిసి కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా వినతిపత్రం సమర్పించనున్నారు. దేశవ్యాప్తంగా 5 భారీ ర్యాలీలు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ప్రకటించారు. వాటి తేదీలు, ప్రదేశాలు త్వరలో ప్రకటిస్తామన్నారు. గతంలో నోట్ బందీ చేసిన ప్రధాని మోదీ, ఇప్పుడు 'ఓట్ బందీ' ద్వారా ప్రజల ఓటు హక్కును కాలరాస్తున్నారని ఆరోపించారు. ప్రధాని, హోంమంత్రి ఈ ఓట్ల దొంగతనం వెనుక ఉండి ఎన్నికల సంఘాన్ని పావుగా వాడుకుంటున్నారని ఖర్గే ఆరోపించారు. భవిష్యత్తులో జరిగే అన్ని ఎన్నికల్లోనూ ఈవీఎంలకు స్వస్తి పలికి బ్యాలెట్ పేపర్లను వాడాలని డిమాండ్ చేశారు. అలాగే సర్‌కు ముందున్న ఓటర్ల జాబితానే పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. సంస్థలను బలహీనపరుస్తున్నారని, ఎన్నికల సంఘం ప్రభుత్వ ప్రభావానికి లోనవుతోందని ఖర్గే ఆరోపించారు. అక్రమ మార్గాల ద్వారా ఎన్నికల్లో గెలుస్తున్నారని, ప్రతిపక్ష పార్టీల ప్రజాస్వామ్య పనితీరుకు ఆటంకం కలిగిస్తున్నారని ఆరోపించారు. అక్టోబర్ 2 నుంచి 8 వరకు ఇండియా బ్లాక్ కార్యకర్తలు జిల్లా కలెక్టర్? కార్యాలయాల వద్ద నిరసనలు చేపడతారు. అక్టోబర్ 6న ప్రతిపక్ష ఎంపీలందరూ కలిసి ఎన్నికల సంఘం వద్దకు పాదయాత్ర చేస్తారు. ప్రతిపక్ష నాయకులు భారత రాష్ట్రపతి అపాయింట్‌మెంట్ కోరనున్నారు. అక్టోబర్ రెండోవారంలో మేము వారికి ఒక వినతి పత్రాన్ని సమర్పించనున్నాం. ప్రభుత్వం సృష్టిస్తున్న రాజ్యాంగపరమైన అడ్డంకులను, మాకున్న ఇబ్బందులను రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్తాం. ప్రజలను ఇబ్బంది పెడుతూ వ్యవస?థలను నాశనం చేస్తూ వారి సొంత నిర్ణయాలతో నేడు ఈ దొంగల ప్రభుత్వాన్ని నడుపుతున్నారని రాష్ట్రపతికి తెలియజేయాలనుకుంటున్నాం. ఈ విషయంలో మేం ఎంతవరకు విజయం సాధిస్తామనేది తర్వాత చూస్తాం. అక్టోబర్- నవంబర్ నెలల్లో ఐదు ప్రధాన ర్యాలీలు నిర్వహిస్తాం. ఇందుకు సంబంధించిన వేదికలు, తేదీలు త్వరలో ఖరారు చేస్తాం. నవంబర్ 1న ఢిల్లీలో ఒక ప్రధాన ర్యాలీని నిర్వహిస్తామని మల్లిఖార్జున ఖర్గే తెలిపారు. ఈ కీలక సమావేశానికి కాంగ్రెస్ అగ్ర నేతలు మల్లికార్జున్ ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీలతో పాటు టీఎంసీ అధినేత్రి మమతా బెనర్జీ, జమ్మూ కశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా, ఆర్జేడీ నేత తేజస్వి యాదవ్, ఎన్సీపీ-ఎస్పీ ఎంపీ సుప్రియా సూలే హాజరయ్యారు. శివసేన-యూబీటీ చీఫ్ ఉద్ధవ్ ఠాక్రే, ఝార్ఖండ్ సీఎం హేమంత్ సోరెన్ తదితరులు ఆన్‌లైన్ ద్వారా పాల్గొన్నారు. సమావేశం అనంతరం ఇండియా కూటమి నేతలు సంయుక్తంగా మీడియాతో మాట్లాడారు. ప్రజాస్వామ్య నిర్మాణంపై ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేష్ కుమార్‌లు దాడి చేశారని అన్ని పార్టీలు భావిస్తున్నట్లు లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసిన వారికి శిక్షపడేలా చూస్తామని ఆయన హెచ్చరించారు. మరోవైపు ఈ పరిణామాలను అత్యంత కుంభకోణంతో కూడుకున్న విషయంగా మమతా బెనర్జీ అభివర్ణించారు. జ్ఞానేశ్‌కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఆయన్ను తొలగించకపోతే ఆందోళనలు ప్రతి మూలకూ విస్తరిస్తామని దీదీ హెచ్చరించారు. ప్రధాని మోదీ సైతం రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

### ఈసీ పనితీరుకు నిరసనగా 2న 'జైల్ భరో': అభిజిత్ దిప్కే (సీజేపీ వ్యవస్థాపకుడు)

కేంద్ర ఎన్నికల సంఘం పనితీరు, అది తీసుకున్న నిర్ణయాలపై దేశవ్యాప్తంగా తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజాస్వామ్య వ్యవస్థను, రాజ్యాంగ విలువలను దెబ్బతీసేలా ఈసీ వ్యవహరిస్తోందంటూ విపక్షాలు, మండిపడుతున్నాయి. ఈ నేపథ్యంలో కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) వ్యవస్థాపకుడు అభిజిత్ దిప్కే కీలక ప్రకటన చేశారు. ఈసీ పనితీరుకు నిరసనగా అక్టోబర్ 2న గాంధీ జయంతి రోజున ముంబయిలోని చారిత్రక శివాజీ పార్క్ వేదికగా 'జైల్ భరో ఆందోళన' నిర్వహించనున్నట్లు ప్రకటించారు. ఈ ఆందోళనలో అన్ని రాజకీయ పార్టీలు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. బుధవారం ముంబయిలో ఆయన మీడియాతో మాట్లాడారు. ఎన్నికల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) దుర్వినియోగంపై ఎన్సీపీ (ఎస్పీ) అధినేత శరద్ పవార్ చేసిన వ్యాఖ్యలను దీప్కే సమర్థించారు. దేశంలో ఎన్నికల సంఘం ఏకపక్షంగా వ్యవహరిస్తోందని అన్నారు.

## రాజస్థాన్‌తో ఒప్పందం రద్దు చేయండి

హైదారాబాద్, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య):

తెలంగాణ విద్యుత్ రంగంలో సింగరేణి-రాజస్థాన్ ఒప్పం దం మరోసారి రాజకీయ చర్చకు దారితీసింది. మంచిర్యాల జిల్లా జైపూర్‌లోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్ విస్తరణలో ఉత్పత్తయ్యే విద్యుత్‌లో రాజస్థాన్‌కు వాటా ఇవ్వడాన్ని మాజీ మంత్రి, బీఆరఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి బహిరంగ లేఖ రాశారు. సింగరేణి తెలంగాణ ప్రజల ఆస్తి అని.. దాని పెట్టుబడులు, వనరులు ఇతర రాష్ట్రాల ప్రయోజనాలకు ఎందుకు వినియోగించాలం టూ ప్రశ్నించారు. హరీశ్‌రావు లేఖలో ప్రధానంగా జైపూర్ సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌ను ప్రస్తావించారు. ఈ ప్లాంట్‌కు అవసరమైన బొగ్గు సింగరేణి గనుల నుంచే అందుబాటులో ఉందని.. నీటి అవసరాలను సమీపంలోని గోదావరి ద్వారా తీర్చుకునే అవకాశం ఉందని హరీశ్ రావు పేర్కొన్నారు. ప్లాంట్ ఉన్న స్థలం కూడా తెలంగాణలోనే ఉన్నందున ఇక్కడ ఉత్పత్తయ్యే విద్యుత్‌పై రాష్ట్ర ప్రయోజనాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అయితే సింగరేణి, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన్ నిగమ్ లిమిటెడ్ (ఆర్వీయూఎనఎ ల్) మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం.. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టును చేపట్టే ప్రతిపాదన ఉంది. ఇందులో తెలంగాణ, రాజస్థాన్‌కు చెరో 800 మెగావా ట్ల విద్యుత్ కేటాయింపు ఉంటుందని ఒప్పంద సమయంలో వెల్లడించారు. ఈ నేపథ్యంలోనే బొగ్గు మనది, నీళ్లు మనవి, స్థలం మనది.. కానీ ఇక్కడ ఉత్పత్తయ్యే 800 మెగావాట్ల విద్యు త్‌లో వాటా రాజస్థాన్‌కు ఎందుకు అని హరీశ్‌రావు ప్రశ్నించా రు. సింగరేణి-ఆర్వీయూఎనఎల్ భాగస్వామ్యంలో చేపట్టే విద్యుత్, సౌర ప్రాజెక్టులకు కలిపి సుమారు రూ.22 వేల కోట్ల పెట్టుబడి ఉంటుందని ఒప్పందం సమయంలో ప్రకటించారు. తెలంగాణలో 1600 మెగావాట్ల థర్మల్ విద్యుత్ ప్రాజెక్టుతో పాటు రాజస్థాన్‌లో 1,500 మెగావాట్ల సోలార్ పార్క్ ఏర్పాటు ప్రతిపాదన కూడా ఇందులో ఉంది. ఈ పెట్టుబడిలో సింగరేణి వనరులను రాజస్థాన్ అభివృద్ధికి మళ్లించాల్సిన అవసరం ఏముందని హరీశ్‌రావు ప్రశ్నించారు. తెలంగాణలోనే విద్యుత్ అవసరాలు ఉన్న సమయంలో ఇతర రాష్ట్రానికి విద్యుత్ కేటాయించే నిర్ణయం ఎందుకు తీసుకున్నారో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. రైతులకు 24 గంటల విద్యుత్ అందిస్తున్నామని ప్రభుత్వం చెబుతున్నప్పటికీ క్షేత్రస్థాయిలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉందని హరీశ్‌రావు ఆరోపించారు. కనీసం 7, 8 గంటల విద్యుత్ కూడా అందని పరిస్థితులు ఉన్నాయని ఆయన విమర్శించారు. విద్యుత్ కొరత, పవర్ హాలిడేల వంటి అంశాలను ప్రస్తావిస్తూ ప్రభుత్వ నిర్వహణపై ప్రశ్నలు సంధించారు. విద్యుత్ వ్యవస్థలో తమ ప్రభుత్వ వైఫల్యాలను వాతావరణ పరిస్థితులు, ఎల్‌నినో వంటి కారణాలపై నెట్టివేయడం సరికాదన్నారు. అలాగే యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కు నాణ్యమైన బొగ్గు అందించాల్సి ఉండగా తక్కువ గ్రేడ్ బొగ్గు వినియోగి స్తున్నారంటూ హరీశ్‌రావు ఆరోపించారు.



## చౌటుప్పల్‌లో చేనేత పారిశ్రామిక సహకార సంఘం 51వ వార్షిక, 65వ సర్వసభ్య సమావేశం

చౌటుప్పల్, (వార్త వేదిక సూర్య):

చేనేత పారిశ్రామిక సహకార-వస్త్ర ఉత్పత్తి విక్రయ సంఘం ఆధ్వ ర్యంలో 51వ వార్షిక 65 వ సర్వ సభ్య సమావేశం చౌటుప్పల్ పట్ట ణంలోని పద్మ వంశీ ఫంక్షన్ హాల్ లో బుదవారం చేనేత సహకార సం ఘం అధ్యక్షులు బడుగు మోహన్ అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా చౌటుప్పల్ మున్సిపల్ వైస్ చైర్మన్ గోశిక వినయ్ కు మార్, పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రా రంభించారు. ముందుగా సంఘ మేనేజర్ రాపోలు శ్రీరాములు అంచనా ఆదాయాలు, జమా ఖర్చులను చదివి విని పించగా సర్వసభ్య సమావేశము ఆమో దించింది. ఈ సందర్భంగా సంఘ చైర్మన్ బడుగు మోహన్ మాట్లాడుతూ.. కార్మికు లకు చేతినిండా పని కల్పించి చౌటుప్పల్ చేనేత సహకార సంఘానికి పూర్వవైభవం తీసుకురావడా నికి కృషి చేస్తానని అన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చౌ టుప్పల్ మండల మాజీ ఎంపీపీ చిక్క నర సింహ, మాజీ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ లు బడుగు మాణిక్యం, బడుగు లక్ష్మయ్య 19వ వార్డు కౌన్సిలర్ పిల్లలమర్రి మధుసూదన్, జిల్లా చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు గుర్రం నరసింహ, చౌటుప్పల్ చేనేత సహకార సంఘం మాజీ అధ్యక్షులు గోశిక చక్రపాణి గుర్రం రవీందర్ కందగట్ల బిక్షపతి, శ్రీ శివ భక్త మార్కండేయ దేవ స్థానం అధ్యక్షులు బడుగు ప్రకాష్, మాజీ ఎంపీటీసీ పెద్దికృష్ణ, చేనేత సహకార సం ఘం ఉపాధ్యక్షులు గోశిక శ్రీకాంత్, కార్య దర్శి కాటాబత్తిని భీమయ్య, కోశాధికారి బడుగు సావిత్రి, డైరెక్టర్లు బత్తుల మానస, పాపని రామకృష్ణ, గోశిక లక్ష్మీపతి, గోశిక నరసింహ, దోర్నాల లక్ష్మీనారాయణ, సం ఘ సేల్స్ మెన్ గోశిక ప్రభాకర్, నార్కట్పల్లి సేల్స్ మెన్ పాపని వాసుదేవ్, సంఘం ఇన్చార్జి గోశిక ధనంజయ, సంఘం అటెండ ర్ ఎరుకల రాములు, అధిక సంఖ్యలో చేనేతకుల బాంధవులు పాల్గొన్నారు.



www.vaarthavedikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY




# రంగారెడ్డి



## పర్వతాల రాజేందర్ చొరవతో యాదగిరినగర్‌లో కొత్త బోర్‌వెల్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య ) :

యాదగిరినగర్‌లోని శ్రీ రేణుకా ఎల్లమ్మ ఆలయంలో నూతన బోర్‌వెల్ డ్రిల్లింగ్ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. టీపీసీసీ కార్యదర్శి పర్వతాల రాజేందర్ చొరవతో, ఆలయ కమిటీ విజ్ఞప్తి మేరకు స్టేట్ స్పెషల్ ఫండ్స్ ద్వారా ఈ పనులను చేపట్టారు. ఈ సందర్భంగా టీపీసీసీ కార్యదర్శి పర్వతాల రాజేందర్ మాట్లాడుతూ ఆలయానికి వచ్చే భక్తులకు, స్థానిక ప్రజలకు నీటి సౌకర్యం కల్పించాలనే ఉద్దేశంతో బోర్‌వెల్ పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆలయ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని పేర్కొన్నారు. ప్రజా అవసరాలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.

ఆలయానికి నీటి సౌకర్యం కల్పించేందుకు బోర్‌వెల్ పనులు చేపట్టడంపై ఆలయ కమిటీ సభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో శరమని శంకర్, మనోహర్, రాజు, రమేష్, సుజాత, ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూ దేవుళ్లపై సీఎం రేవంత్ అనుచిత వ్యాఖ్యలు

### ఉప్పర్‌పల్లిలో బీజేపీ తీవ్ర నిరసన.. సీఎం దిష్టిబొమ్మ దహనం

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ దేవుళ్లపై చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ బీజేపీ రాజేంద్రనగర్ డివిజన్ ఆధ్వర్యంలో బుధవారం ఉప్పర్‌పల్లి చౌరస్తాలో భారీ ఎత్తున నిరసన కార్యక్రమం నిర్వహించారు. స్థానిక డివిజన్ అధ్యక్షుడు పసుపుల సందీప్ ముదిరాజ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ?ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ.. "శ్రీరాముడు ధనవంతుల దేవుడని, శివుడు పేదల దేవుడని" సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించడం కోట్లాది మంది హిందువుల మనోభావాలను తీవ్రంగా గాయపరచడమేనని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉండి దేవుళ్ల మధ్య కూడా వ్యత్యాసాలు చూపుతూ మాట్లాడటం సరైంది కాదని మండిపడ్డారు. హిందువుల విశ్వాసాలను కించపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే హిందూ సమాజానికి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీడియో గ్రాఫీలో తనదైన ముద్ర..

### ప్రతిష్ఠాత్మక భారత్ కళా పురస్కార్‌కు బిజ్జ విజయ్‌కుమార్ ఎంపిక

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య ) :



కార్వాన్‌కు చెందిన ప్రముఖ ఫోటో, వీడియో గ్రాఫర్ బిజ్జ విజయకుమార్ ప్రతిష్ఠాత్మక 'భారత్ కళా పురస్కార్—2026'కు ఎంపికయ్యారు. 'బెస్ట్ ప్రొఫెషనల్ వీడియో గ్రాఫర్' విభాగంలో ఆయనకు ఈ అవార్డు దక్కింది. ?ఫోటోగ్రఫీ, వీడియో మేకింగ్ రంగంలో సుదీర్ఘ అనుభవంతో పాటు, సాంప్రదాయ ఫోటోగ్రఫీలో తనదైన విశిష్ట శైలిలో సేవలు అందిస్తున్నందుకు గుర్తింపుగా ఆయనను ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు నిర్వాహకులు వెల్లడించారు. విజయకుమార్ తన వృత్తి ద్వారా ఎంతోమందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తూ రంగంలో ప్రత్యేక ముద్ర వేశారు. ?గాంధీ జయంతిని పురస్కరించుకుని అక్టోబర్ 2న నిర్వహించనున్న ప్రత్యేక కార్యక్రమంలో ఆయనకు ఈ అవార్డును ప్రదానం చేయనున్నారు. ప్రతిష్ఠాత్మక పురస్కారానికి ఎంపికైన విజయ్‌కుమార్‌కు ఫోటోగ్రాఫీ అసోసియేషన్ సభ్యులు, స్నేహితులు, బంధువులు మరియు అభిమానులు ఘనంగా అభినందనలు తెలియజేశారు.

## ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలి

### సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు - మంద జగన్

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30(వార్త వేదిక సూర్య)



ప్రతి ఒక్కరూ సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని సికింద్రాబాద్ పద్మశాలి సంఘం అధ్యక్షులు మంద జగన్ పిలుపునిచ్చారు. సంఘం ఆధ్వర్యంలో సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు శ్రీకారం చుట్టినట్లు సంఘం నిర్వాహకులు తెలిపారు. 2026 అక్టోబర్ 1వ తేది నుంచి పరపతి సంఘంలో సభ్యత్వం తీసుకోవడానికి ఆసక్తి ఉన్నవారి నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంద జగన్ మాట్లాడుతూ..సమాజ సేవలో భాగస్వాములు కావాలనే ఉద్దేశంతో ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని పేర్కొన్నారు. సంఘం ద్వారా వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహిస్తూ అవసరమైన వారికి అండగా నిలిచేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. సభ్యత్వం కోసం కింద్ర ఉన్న నెంబర్లను సంప్రదించగలరు. ఒగ్గు శ్రీధర్ -- 7702857334, చింతకింది మల్లేష్ -- 9640173555

## దైవ సన్నిధిలో దివ్యమైన సేవలు అందిస్తాము : ఆలయ చైర్మన్ తిరుమలేష్

మంథని, సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య )

శ్రీ లక్ష్మి నారాయణ దైవ సన్నిధిలో దివ్య మైన సేవలు అందిస్తామని ఇటీవల ఈ ఆలయ కమిటీకి నూతనంగా నియమితులైన అధ్యక్షులు వంగల తిరుమలేష్ మంథని విద్యార్థి యువత కార్యాలయంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో అన్నారు. హింధూత్వ శ్రేష్ట వర్దని, మంథని విద్యార్థి యువత సంయుక్త సమాధ్వర్యములో తిరుమలేష్ ను ఘనంగా సత్కరించారు. కార్యక్రమ అధ్యక్షులు కొండేల మారుతి ప్రసంగిస్తూ ఆధ్యాత్మిక శక్తి సంపద మేళవించిన మంత్రపురి భక్తి చరిత్రలో శ్రీ లక్ష్మి నారాయణ దేవాలయం ధార్మిక ప్రవంతి నిరంతరం ప్రజర్విలుతుందన్నారు.

# డిజిటల్ లావాదేవీలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ప్రజలను మోసం చేస్తున్న సైబర్ నేరగాళ్లు

### కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ

మంథని, సెప్టెంబర్ -30 (వార్త వేదిక సూర్య )



బ్యాంకింగ్ లావాదేవీలు, డిజిటల్ చెల్లింపుల విషయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కేడీసీసీ బ్యాంక్ మేనేజర్ కె. ఉదయశ్రీ సూచించారు. బుధవారం మంథని మండలం వెంకటాపూర్ గ్రామంలో ఆర్థిక అక్షరాస్యత అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మేనేజర్ కె.ఉదయశ్రీ మాట్లాడుతూ లోన్ యాప్‌లు, లాటరీలు, పార్ట్‌టైమ్ ఉద్యోగాలు, విదేశీ ప్రయాణాలు, తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు, పాన్ కార్డు అప్‌డేట్, ఆధార్ కార్డు లింకేజీ పేరుతో వచ్చే అనుమానాస్పద మెసేజ్‌లు, లింక్‌లను నమ్మవద్దని సూచించారు. ఓటీపీలు, ఏటీఎం పిన్‌లు, పాస్‌వర్డ్‌లు, బ్యాంకు ఖాతా వివరాలను ఎవరికీ వెల్లడించవద్దన్నారు.

గూగుల్‌లో లోన్ యాప్‌ల కోసం వెతకడం చేయవద్దని, సైబర్ నేరగాళ్లు ఆశ, భయం అనే అంశాలను ఆసరాగా చేసుకుని ప్రజలను మోసం చేస్తున్నారని తెలిపారు. డెబిట్, క్రెడిట్ కార్డులను ఉపయోగించే సమయంలో కూడా జాగ్రత్తలు పాటించాలని సూచించారు. బ్యాంకు ఖాతాదారులు తమ కేవైసీ వివరాలను ఎప్పటికప్పుడు సమర్పించాలని కోరారు.

రైతుల వ్యవసాయ అవసరాల కోసం పంట రుణాలు అందించేందుకు బ్యాంకు ఎల్లప్పుడూ ముందుంటుందని, కిసాన్ క్రెడిట్ కార్డు ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. పాడి పశువులు, గొర్రెలు, పండ్ల తోటలు, ఆయిల్‌పామ్ తోటలు, పాలీహౌస్‌లు, పవర్ టిల్లర్లు, గోదాములు, ట్రాక్టర్లు, హార్వెస్టర్లు, గోల్డ్ లోన్లు, స్వయం సహాయక సంఘాలు, గృహ నిర్మాణం, వ్యాపారాలు, వ్యక్తిగత రుణాలు, విదేశీ విద్య తదితర అవసరాలకు వివిధ రకాల రుణ సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని వివరించారు.

సహకార బ్యాంకు ద్వారా యూపీఐ, ఐఎంపీఎస్, గూగుల్ పే, ఫోన్ పే తదితర డిజిటల్ సేవలు అందుబాటులో ఉన్నాయని, నగదు రహిత లావాదేవీలపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని సూచించారు.అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజనకు రూ.436, ప్రధానమంత్రి సురక్ష బీమా యోజనకు రూ.20 చెల్లించి బీమా సౌకర్యాన్ని వినియోగించుకోవాలని సూచించారు. సహకార బ్యాంకు యందు అత్యధికంగా 8 శాతం వడ్డీ సదుపాయం కల్పిస్తున్నామని తెలిపారు. ఖాతాదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామీణ ప్రాంత ప్రజల ఆర్థిక, జీవన ప్రమాణాలను మెరుగుపర్చేందుకు సహకార బ్యాంకు, సహకార సంఘాల ద్వారా అందిస్తున్న రుణాలను రైతులు, ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ముందుగా రమేష్ టీం బుర్ర కథ ద్వారా అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఏ ఎం సి చైర్మన్ కుడుదుల వెంకన్న, సర్పంచ్ తోట పోచయ్య, ఉపసర్పంచ్ కీర్తి సాయి, కేడీసీసీ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ సందెబోయిన శ్రీనివాస్, ఎఫ్ ఎల్ సి మోహన్ రావు, బ్యాంకు సిబ్బంది మహేశ్వరి, సహకార సంఘం సిబ్బంది నారామల్ల విద్యాసాగర్, పైడాకుల రాకేష్, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి

మంథని, సెప్టెంబర్ -30 (వార్త వేదిక సూర్య)



మంథని గోదావరి పుష్కరాలు--2027 నేపథ్యంలో మంథని సెక్షన్ పరిధిలోని గోదావరి నది పుష్కర ఘాట్‌ను టీజీ ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి విద్యుత్ అంతరాయం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, పుష్కర ఘాట్ పరిసరాల్లో విద్యుత్ సరఫరా వ్యవస్థను పటిష్టంగా సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. విద్యుత్ భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ అవసరమైన అన్ని ఏర్పాట్లను సమగ్రంగా చేపట్టాలని ఆదేశించారు. ఈ సందర్భంగా పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి విద్యుత్ సరఫరా పరిస్థితి, అవసరమైన మౌలిక వసతులపై అధికారులతో సీఎండీ సమీక్షించారు. పుష్కరాల సమయంలో భక్తులకు నిరంతరాయంగా, నాణ్యమైన విద్యుత్ సరఫరా అందేలా అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. అలాగే దుబ్బపల్లి ఇటీవల ఛార్జ్ చేసిన ఎస్‌హెచ్‌జీ సోలార్ ప్లాంట్‌ను క్షేత్రస్థాయిలో సీఎండీ పరిశీలించారు. ఈ సందర్భంగా సోలార్ ప్లాంట్ పనితీరు, విద్యుత్ ఉత్పత్తి, గ్రిడ్‌కు అనుసంధానం తదితర అంశాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సౌర విద్యుత్ ఉత్పత్తిని ప్రోత్సహిస్తూ, పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగాన్ని మరింత పెంచే దిశగా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. సోలార్ ప్లాంట్ నిర్వహణలో భద్రతా ప్రమాణాలను పాటిస్తూ, ప్లాంట్‌ను సమర్థవంతంగా నిర్వహించాలని సీఎండీ సూచించారు. ఈ పరిశీలనలో ఎస్ఈ ఆపరేషన్స్ పెద్దపల్లి వడ్లకొండ గంగాధర్, డీఈ ఆపరేషన్స్ మంథని, ఏఈడీ ఆపరేషన్స్ మంథని, ఏఈ,ఆపరేషన్స్ మంథని , పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి



### రిటైర్డ్ టీచర్ కృష్ణమూర్తి

మంథని,సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య )

ప్రధాని నరేంద్ర మోదీ జన్మదినాన్ని పురస్కరించుకుని నెల రోజులుగా నిర్వహిస్తున్న సేవా సంకల్ప అభియాన్‌లో భాగంగా మంథని పట్టణానికి చెందిన ప్రకృతి ప్రేమికుడు గట్టు కృష్ణమూర్తిని బీజేపీ పట్టణ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. కృష్ణమూర్తి అనేక సంవత్సరాలుగా తన సొంత ఖర్చులతో మొక్కలు నాటడంతో పాటు రోడ్లపై గుంతలను సిమెంట్‌తో పూడ్చడం, పాఠశాల విద్యార్థులకు మొక్కల ఆవశ్యకత, ప్రకృతి పరిరక్షణపై అవగాహన కల్పించడం వంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ప్లాస్టిక్ వినియోగం వల్ల కలిగే అనర్థాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ సమాజ సేవకు అంకితమయ్యారని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా కృష్ణమూర్తి మాట్లాడుతూ ప్రకృతి ప్రతి జీవి మనుగడకు ఆధారమని, దానిని నాశనం చేస్తే జీవజాలానికి తీవ్ర నష్టం జరుగుతుందని అన్నారు. ప్రకృతి పరిరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా స్వీకరించాలని, భవిష్యత్‌లో సంభవించే ప్రకృతి వైపరీత్యాలను ఎదుర్కోవాలంటే ప్రజలు పర్యావరణ పరిరక్షణకు నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

కార్యక్రమానికి బీజేపీ పట్టణ అధ్యక్షుడు సబ్బని సంతోష్ అధ్యక్షత వహించారు. జిల్లా కౌన్సిల్ మెంబర్ బోగోజు శ్రీనివాస్, సీనియర్ నాయకులు రాపర్తి సంతోష్, నారమల్ల కృష్ణ, బూడిద తిరుపతి, పట్టణ ప్రధాన కార్యదర్శి సామల అశోక్, ఉపాధ్యక్షుడు బొల్లంపల్లి లక్ష్మణ్, ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గుడ్ల గురువేష్, పట్టణ కోశాధికారి వొడ్నాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేసులు పెట్టినా ఎన్ని కుట్రలు చేసిన ప్రజల పక్షాన పోరాటం చేస్తాం

### - మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్

మంథని, సెప్టెంబర్ -30 (వార్త వేదిక సూర్య )



మంథని నియోజకవర్గంలో ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌కు కమీషన్‌లు ముట్టితేనే అభివృద్ధి పనులు చేస్తాడని, లేకుంటే పనులు అర్ధాంతరంగానే ఆగిపోతాయని చెప్పడానికి కాటారం వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణామే నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ అన్నారు. బుధవారం కాటారం మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న వెజ్ నాన్‌వెజ్ మార్కెట్‌ను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏడాది క్రితం కాటారం కేంద్రంలో వెజ్ నాన్‌వెజ్ మార్కెట్ నిర్మాణం కోసం ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ శిలాఫలకం వేసి శంఖుస్థాపన చేశాడని తెలిపారు. ఏడాది గడిచినా ఈ పనులు పూర్తి చేయకపోవడం అవమానమని ఆయన అన్నారు. ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాటారం మండల ప్రజలు దుద్దిళ్ల శ్రీధర్‌కు మెజార్టీ ఇస్తారని, అలాంటి మండల ప్రజల కోసం చేసిందేమీ లేదన్నారు. 40ఏండ్లుగా దుద్దిళ్ల కుటుంబానికి ప్రజలు అవకాశం ఇస్తున్నారని, ఎనిమిదిసార్లు అధికారం ఇస్తే పదవులు పొంది వేల కోట్లు సంపాదించుకున్నారే కానీ ప్రజల గురించి పట్టించుకోవడం లేదన్నారు. అధికారులు పనులు చేయకపోతేనే మాకు లాభం జరుగుతదని సాక్ష్యాత్తు జిల్లా కలెక్టర్ సాక్షిగా ఆనాడు చిన్నకాళేశ్వరం ప్రాజెక్టు రివ్యూ మీటింగ్‌లో దుద్దిళ్ల శ్రీధర్ మాట్లాడాడని, ఇలా మాట్లాడే ఎమ్మెల్యే దేశంలో ఎక్కడా ఉండదని ఆయన విమర్శించారు. దుద్దళ్ల శ్రీధర్‌కు ప్రజలతో ఓటు బంధం తప్ప పేగు బంధం లేదనే విషయం అర్థం అయిందన్నారు. ఈ ప్రాంతంలో 80శాతంకు పైబడి బలహీనవర్గాలు ఉన్నారని, స్వాతంత్ర్య వచ్చిన నాటి నుంచి ఇప్పటి వరకు వారికి జరుగాల్సిన మేలు జరుగలేదని ప్రజాస్వామ్య పద్ధతిలో భారత రాజ్యాంగాన్ని అనుసరించనే ఆవేదన ఆందోళనతో మేము ప్రతి క్షణం అప్రమత్తం చేస్తా ఉన్నామని, మీరు పనిచేస్తే ఈ సమాజం బాగుపడుతదనే ఉద్దేశంతో అప్రమత్తం చేస్తా ఉన్నామని అన్నారు. దుద్దిళ్ల శ్రీధర్‌లాగా చిన్న కాళేశ్వరం పూర్తి చేయకండి అని చెప్పడం లేదని, పని చేయాలని కోరుతున్నామని అన్నారు. ముఖ్యంగా కాటారం మండల ప్రజలు ఓట్లు ఎప్పుడు వస్తే అప్పుడు ఎనిమిది వేలు పదివేల మెజార్టీనిచ్చి అందలమెక్కిస్తే ఈ వెజిటబుల్ మార్కెట్ సంవత్సర కాలమైనా పూర్తి చేయలేకపోయారని, ఇది అవమానం కాదా అని ప్రశ్నించారు. కమిషన్లు ఎక్కడ వస్తే అక్కడ పనులు చేస్తా ఉన్నారని ఆయన ఆరోపించారు. ఈ ప్రాంతంలో జరిగే ఒకటి రెండు పనులు కేవలం కమిషన్ కోసమే జరుగుతానయని ఆయన అన్నారు. దక్షిణ కాశిగా ప్రసిద్ధిగాంచిన కాళేశ్వర ఆలయాన్ని కూల్చివేయవద్దని చెప్పమని, కానీ ఆ పనుల్లో 20శాతం కమీషన్ వచ్చింది కనుకనే పనులు మొదలు పెట్టారని, అదే మార్కెట్‌కు ఎలాంటి కమీషన్ రాకపోవడంతో పనులు పూర్తి చేయడం లేదన్నారు. ఏడాది గడిచినా కాటారం మార్కెట్‌ను పూర్తి చేయని వాళ్లు ఇంత పెద్ద కాళేశ్వరం ఆలయాన్ని ఎలా పూర్తి చేస్తారనే ఆందోళన నెలకొందన్నారు. కాళేశ్వరం ఆలయ అభివృద్ధి కోసం కలెక్టర్ వద్ద వంద కోట్ల రూపాయలు తీసుకచ్చి పెట్టాలని చెప్పినా ఇప్పటి వరకు నిధులు తీసుకురాలేదన్నారు. కాటారం కేంద్రంలోని మార్కెట్ పూర్తి చేయకపోవడంతో కూరగాయలు అమ్ముకునే చిరువ్యాపారులు రోడ్లపై పెట్టి అమ్ముకుంటూ ఇబ్బందులు పడుతున్నారని, ఇటు చిరు వ్యాపారులు అటు ప్రజల ఇబ్బదులను దృష్టిలో పెట్టుకుని మార్కెట్‌ను వెంటనే పూర్తి చేయాలని ఆయన డిమాండ్ చేశారు. మంథని ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల కష్టాలను పట్టించుకోకుండా తన తమ్ముడితో హైదరాబాద్‌లో నాలుగు ఆఫీసులు పెట్టించి ఇప్పటికే నాలుగు వేల కోట్లు సంపాదించుకున్నాడని, కానీ ఈ నియోజకవర్గ ప్రజల కోసం నాలుగు ఐటీ కంపెనీలు ఒక ఇండస్ట్రీ కోసం ఇప్పటి వరకు కనీసం ప్రతిపాదన చేయలేదన్నారు. ఎంతో మంది పిల్లలు ప్రతి ఏటా ఉన్నత చదువులు చదువుకుని నిరుద్యోగులుగా ఉంటున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పిల్లల భవిష్యత్తు కోసం మూడు సంవత్సరాలైనా ఆలోచించలేదని, వాళ్ళు మాత్రం నాలుగు ఆఫీసులు పెట్టుకొని వేల కోట్లు సంపాదించుకుంటున్నారని ఆయన అన్నారు. ప్రజల పక్షాన పోరాటం చేస్తూ అప్రమత్తం చేస్తామని, ఈ సమాజం అభివృద్ధి కోసం ఆలోచిస్తామని ఈ సందర్భంగా ఆయన స్పష్టం చేశారు.



## జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

### జూనియర్ సివిల్ జడ్జి సుధారాణి

మంథని, సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య)

మంథని షెడ్యూలు తెగల బాలికల ఆశ్రమ జూనియర్ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు ను బుధవారం నిర్వహించారు. ఇంటర్నెట్ యుగంలో లో సోషల్ మీడియా వాడకం,దుర్వినియోగం పై చట్ట పరమైన అంశాలు వివరించారు. ఈ సమావేశం లో అదనపు జూనియర్ సివిల్ జడ్జి ఆర సుధారాణి, బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు కె. రఘోతం రెడ్డి, ప్రిన్సిపల్ బి వసుందర, న్యాయవాది శశీభూషన్ కాచే తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు

మంథని, సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య)



మంథని మండలం భవిత కేంద్రంలో బుధవారం దివ్యాంగ విద్యార్థులకు మండల స్థాయి ఆటల పోటీలు ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన దివ్యాంగ విద్యార్థులు ఈ పోటీల్లో పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. విద్యార్థుల్లో క్రీడాస్ఫూర్తిని పెంపొందించడంతో పాటు, వారిలో ఆత్మవిశ్వాసాన్ని పెంచే లక్ష్యంతో ఈ పోటీలను నిర్వహించినట్లు అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంపీడీవో శ్రీజ రెడ్డి, ఎంఈఓ లక్ష్మి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివ్యాంగ విద్యార్థులను విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక, సామాజిక తదితర అన్ని రంగాల్లో ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. ఇతర విద్యార్థులతో సమానంగా దివ్యాంగ విద్యార్థులకు కూడా అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహిస్తే మరింత ఉన్నత స్థాయికి ఎదిగే అవకాశం ఉంటుందని తెలిపారు.

దివ్యాంగ విద్యార్థులు తమలోని ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి క్రీడా పోటీలు ఎంతో ఉపయోగపడతాయని అన్నారు. ఆటల ద్వారా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, పట్టుదల, క్రమశిక్షణ, జట్టు స్ఫూర్తి పెంపొందుతాయని పేర్కొన్నారు. సమాజంలో దివ్యాంగుల పట్ల సానుకూల దృక్పథాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని సూచించారు. అనంతరం వివిధ క్రీడా పోటీల్లో పాల్గొన్న విద్యార్థులను అభినందించి, ప్రతిభ కనబరిచిన వారికి బహుమతులు అందజేశారు. పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగ విద్యార్థులు, విలీన విద్యా ఉపాధ్యాయులు శ్రీనివాస్, సురేష్, సౌజన్యతో పాటు సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

## అక్టోబర్ 2 న జర్నలిస్టుల ఆందోళన కార్యక్రమం జయప్రదం చేయాలి

### టియుడబ్ల్యుజె మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య) :



జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం అక్టోబర్ 2న నిర్వహించే తలపెట్టిన ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం మేడ్చల్ జిల్లా అధ్యక్షులు గడ్డమీది బాలరాజు పిలుపునిచ్చారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం ఉదయం 10 గంటలకు కే బి హెచ్ బి కాలనీ మెయిన్ రోడ్ లోని గాంధ్రీ విగ్రహం వద్ద శాంతియుత ఆందోళన నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రజా పాలన మొదలై మూడేళ్లు గడుస్తున్న జర్నలిస్టుల సంక్షేమం కోసం ఈ ప్రభుత్వం ఏ విధమైన చర్యలు చేపట్టకపోవడం ఆందోళనకరమన్నారు. గడిచిన మూడేళ్ల కాలంలో జర్నలిస్టుల ఆరోగ్య భద్రత కోసం చర్యలు తీసుకోకపోవడం అత్యంత విచారకరమని పేర్కొన్నారు. గతంలో ఉన్న హెల్త్ స్కీం లను పునరుద్ధరించాలని టీయూడబ్ల్యూజే మొదటి నుంచి విజ్ఞప్తి చేస్తున్న పట్టించుకోవడంలేదని ఆవేదన చెందారు. ఉద్యోగులతో సమానంగా ఆరోగ్య భద్రత కల్పిస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీలు ప్రకటనకే పరిమితమైనయని తెలిపారు. జర్నలిస్టు కుటుంబాల ఆరోగ్య భద్రత కోసం జర్నలిస్టులు ఆందోళన బాట పట్టక తప్పని పరిస్థితి నెలకొన్నదని తెలిపారు. అదేవిధంగా ఇల్లు, ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారానికి నోచుకోవడం లేదని ఆరోపించారు. వేతన బోర్డు, జర్నలిస్టుల రక్షణ చట్టాలను ఏర్పాటు చేయాలన్న తదితర డిమాండ్లతో ఈ ఆందోళన కార్యక్రమాన్ని చేస్తున్నట్లు ఆయన స్పష్టం చేశారు. జిల్లా పరిధిలోని కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గలకు చెందిన జర్నలిస్టులు ఈ ఆందోళన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన డీసీపీ శేషాద్రిణి రెడ్డి.

బాలానగర్, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య) :



సైబరాబాద్ ట్రాఫిక్ విభాగం ఐపీఎస్, డీసీపీ--2 ఎస్. శేషాద్రిణి రెడ్డి, బుధవారం బాలానగర్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ ప్రాంగణాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, అక్కడి నిర్వహణ తీరును సమీక్షించారు. అనంతరం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బందితో మాట్లాడి, వారి విధులు, బాధ్యతలు, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ట్రాఫిక్ నియంత్రణలో ప్రతి ఒక్కరూ తమ బాధ్యతలను స్పష్టంగా తెలుసుకుని, సమన్వయంతో విధులు నిర్వహించాలని ఈ సందర్భంగా డీసీపీ సూచించారు. నగరంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా చూడటం, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడంలో ట్రాఫిక్ పోలీసుల పాత్ర కీలకమని పేర్కొన్నారు.

అలాగే పోలీస్ స్టేషన్‌లోని వివిధ రికార్డులను పరిశీలించి, విధుల నిర్వహణ, రికార్డుల నిర్వహణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి నిరంతరం అప్రమత్తంగా ఉంటూ, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమర్థవంతమైన ట్రాఫిక్ నిర్వహణ చేపట్టాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, ట్రాఫిక్ నియంత్రణలో క్రమశిక్షణ, సమయపాలన, సమన్వయానికి ప్రాధాన్యత ఇవ్వాలని డీసీపీ శేషాద్రిణి రెడ్డి సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 133
గురువారం
01 అక్టోబర్ 2026



## భరత్ రెడ్డి కీ ఘన సన్మానం

### మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్

మంథని,సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య )

తెలంగాణ పాఠశాల విద్యాశాఖ, ఎస్‌సిఈఆర్ టి హైదరాబాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉపాధ్యాయుల ఎడ్యుకేషనల్ ఎక్స్చేంజ్ ప్రోగ్రామ్‌కు మంథని జెడ్ పిహెచ్‌ఎస్ బాలికల పాఠశాల గణిత ఉపాధ్యాయుడు భరత్‌రెడ్డి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ పాలకవర్గ సభ్యులతో కలసి భరత్‌రెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, విద్యా రంగంలో విశేషంగా కృషి చేస్తూ వియత్నాం విద్యా పర్యటనకు ఎంపిక కావడం మంథని ప్రాంతానికి గర్వకారణమని అన్నారు. ఈ విద్యా పర్యటన ద్వారా నూతన విద్యా విధానాలు, బోధనా పద్ధతులు మరియు అంతర్జాతీయ స్థాయి విద్యా విధానాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజు గౌడ్, మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

## ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడలు

### మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -30 ( వార్త వేదిక సూర్య)



ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పాఠశాలల క్రీడల లో భాగంగా మంథని ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో మంత్రి శ్రీధర్ బాబు నిర్మించినటువంటి సింథటిక్ లో అండర్ 14 అండర్ 17 బాల బాలికల లాంటి నిస్ పోటీలను మంథని మున్సిపల్ చైర్ పర్సన్ ఒడ్నాల శ్రీనివాస్ బుధవారం ప్రారంభించారు. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని 50 మంది క్రీడాకారులు పాల్గొన్నారు. దీనిలో ఎంపికైన క్రీడాకారులు అక్టోబర్ 12వ తేదీన హైదరాబాదులో జరిగే రాష్ట్రస్థాయి పోటీలలో పాల్గొంటారని మంథని జోన్ సెక్రెటరీ, పెద్దపెల్లి జిల్లా ఎస్జీఎఫ్ సెక్రెటరీ కనకొండ లక్ష్మణ్, ఆర్గనైజర్ కొమ్మురాజు శ్రీనివాస్ తెలిపారు, ముఖ్య అతిథి వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ మంత్రి శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో నిర్మించినటువంటి ఈ సింథటిక్ టెన్నిస్ కోర్ట్ ఇక్కడ క్రీడాకారుల్ని అభివృద్ధి పరిచి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేటట్టు ఉపయోగాలు తీసుకు వస్తున్నటువంటి నిర్వాహకులను అభినందించారు. అంతేకాకుండా ఇక్కడ క్రీడాకారులు అందరు కూడా జాతీయస్థాయిలో రాణించాలని వారు అభిలాషించారు. ఇకముందు జరిగే క్రీడలన్నింటికీ కూడా తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ తెలిపారు.బుధవారం క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులకు అల్పాహారాన్ని అందించారు.

## ఆడికే మహేందర్ చొరవతో మల్లికార్జున నగర్‌లో ఫాగింగ్

రాజేంద్రనగర్, సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య ) :

మల్లికార్జున నగర్ కాలనీ అధ్యక్షుడు ఆడికే మహేందర్ చొరవతో కాలనీలో బుధవారం దోమల నివారణ మందులను ముమ్మరంగా పిచికారీ చేయించారు. కాలనీవాసుల ఆరోగ్య రక్షణను దృష్టిలో ఉంచుకొని ఆడికే మహేందర్ చేసిన విజ్ఞప్తికి అత్తాపూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డి సానుకూలంగా స్పందించి, కాలనీకి ఫాగింగ్ వాహనాన్ని పంపించారు.

?ఈ సందర్భంగా కాలనీ అధ్యక్షుడు ఆడికే మహేందర్ మాట్లాడుతూ.. వెంటనే స్పందించి ఫాగింగ్ వాహనాన్ని పంపించిన డిప్యూటీ కమిషనర్ మల్లారెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కాలనీలోని ప్రధాన రహదారులతో పాటు అన్ని అంతర్గత వీధుల్లోనూ సాయంత్రం వేళ ఫాగింగ్ పూర్తి చేయించినట్లు పేర్కొన్నారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు, డెంగ్యూ, మలేరియా వంటి ప్రాణాంతక జ్వరాలు వ్యాపించకుండా ఉండేం దుకే ఈ కార్యక్రమం చేపట్టినట్లు వివరించారు. కాలనీవాసులు కూడా తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని మహేందర్ కోరారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా డాక్టర్ బసవరాజ్

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతినిధి సెప్టెంబర్ 30 :



నదాశివపేట మండల ఉత్తమ ఉపాధ్యాయుడిగా నదాశివపేట మైనారిటీ గురుకుల పాఠశాలలో తెలుగు పీజీటీగా పనిచేస్తున్న డాక్టర్ బసవరాజ్ ఎంపికయ్యారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి శంకర్ చేతుల మీదుగా ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేసి సన్మానించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడంతో పాటు తెలుగు భాషపై ఆసక్తిని పెంపొందించేందుకు చేస్తున్న కృషిని గుర్తించి ఈ పురస్కారానికి ఎంపిక చేసినట్లు తెలిపారు. డాక్టర్ బసవరాజ్‌ను పాఠశాల ప్రిన్సిపాల్ మోహషిన్, ఉపాధ్యాయులు అభినందించారు.

## నిరుపేద నిరుద్యోగ యువతకు ఉచిత కోచింగ్

### ఉచిత భోజన సౌకర్యంతో విద్యార్థులకు చేయూత

### రాష్ట్ర ఐటి మంత్రి శ్రీధర్ బాబు

మంథని, సెప్టెంబర్-30 ( వార్త వేదిక సూర్య )

మంథని మండలం స్వర్ణపల్లి గ్రామానికి చెందిన విద్యార్థిని పద్మ మాట్లాడుతూ.. తనకు చదువుకోవాలనే ఆసక్తి ఎంతో ఉన్నప్పటికీ, కుటుంబ ఆర్థిక పరిస్థితుల కారణంగా హైదరాబాద్ వంటి దూర ప్రాంతాలకు వెళ్లి కోచింగ్ తీసుకోవడం సాధ్యం కాదని తెలిపారు. ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు స్థానికంగా మంథనిలో కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేయడంతో పాటు విద్యార్థులకు భోజన సౌకర్యాన్ని కూడా అందిస్తుండటం తమలాంటి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని కోచింగ్ తీసుకుంటున్న స్వర్ణపల్లి కి చెందిన పద్మ తెలిపారు. ఇక్కడ మంచి ఫ్యాకల్టీతో నాణ్యమైన తరగతులు నిర్వహిస్తున్నారని, దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా తమ ప్రాంతంలోనే కోచింగ్ పొందే అవకాశం లభించిందని చెప్పారు. ఈ కోచింగ్ సెంటర్ వల్ల తనతో పాటు ఎంతోమంది పేద విద్యార్థులు ప్రయోజనం పొందుతున్నారని, విద్యార్థుల చదువుకు అవసరమైన సహకారం అందిస్తున్న ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, శ్రీ విశ్వ అకాడమీ చైర్మన్ విశ్వనాథ్ లకు పద్మ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బాలానగర్‌లో 'పౌర హక్కుల దినోత్సవం

### పౌర హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కలిగి ఉండాలి.

### ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను వెంటనే అందజేయాలని అధికారులకు సూచన.

### బాధితులకు అండగా ఉంటామని అధికారుల హామీ!



బాలానగర్, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య) :

తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు బాలానగర్ తహసీల్దార్ ఆధ్వర్యంలో బుధవారం రాజు కాలనీ కమ్యూనిటీ హాల్‌లో 'పౌర హక్కుల దినోత్సవం' (సివిల్ రైట్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు. రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ (ఆర్ఐ) నాగమణి నేతృత్వంలో నిబంధనల ప్రకారం జరిగిన ఈ కార్యక్రమంలో బాలానగర్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఎస్ఐ) మనోహర్ రెడ్డి, వివిధ శాఖల అధికారులు, స్థానిక దళిత నాయకులు పాల్గొన్నారు.

**చట్టాలపై అవగాహన.. సమస్యల పరిష్కారం:**

ఈ సందర్భంగా ఆర్ఐ నాగమణి మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ చట్టాలు, పౌర హక్కుల పరిరక్షణపై ప్రతి ఒక్కరిలో అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశమని తెలిపారు. దళితులు, వెనుకబడిన వర్గాలు ఎదుర్కొంటున్న సమస్యలు, ఫిర్యాదులను స్వీకరించి, వాటిని త్వరితగతిన పరిష్కరించేందుకు రెవెన్యూ శాఖ కృషి చేస్తుందని హామీ ఇచ్చారు. అలాగే, బాలానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎస్సీ, ఎస్టీ కేసులకు సంబంధించిన సమగ్ర వివరాల నివేదికను వెంటనే అందజేయాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులను ఆమె కోరారు.

**అస్పృశ్యత నివారణే లక్ష్యం:**

సమాజంలో అసమానతలు, అస్పృశ్యత నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు. బాధితులకు తగిన న్యాయం చేయడంతో పాటు, ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అందుబాటులో ఉన్న చట్టపరమైన అవకాశాలపై అధికారుల బృందం స్థానికులకు సంపూర్ణ అవగాహన కల్పించింది.

## మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిల్ సమావేశం

### మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్

మంథని, సెప్టెంబర్ -30 (వార్తా వేదిక సూర్య)



మంథని మున్సిపల్ కార్యాలయములో మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్ అధ్యక్షతన మున్సిపల్ కమిషనర్ ఎన్.మనోహర్ తో కలసి కౌన్సిల్ సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కార్యాలయమునకు అవసరమగు అంశాలు బతుకమ్మ ఆడే స్థలాలలో గ్రావెల్ పోయించడం,

బతుకమ్మ నిమజ్జనం చేయు చెరువుల వద్ద లైటింగ్ ఏర్పాట్లుతో పాటు దసరా పండుగ సందర్భంగా లక్ష్మి నారాయణ స్వామి దేవాలయం నుండి జమ్మి చెట్టు గద్దె వరకు లైటింగ్, సుదరీకరణ కార్యక్రమ పనులను

కౌన్సిల్ సభ్యులతో చర్చించి ఆమోదించారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ మాట్లాడుతూ...మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహాయ సహకారాలతో మంథని మున్సిపాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులను చేపడుతున్నట్లు తెలిపారు. మంథని పట్టణంలో నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ వెజ్ ఒ నాన్-వెజ్ మార్కెట్ పనులను మరో మూడు రోజుల్లో ప్రారంభించనున్నట్లు వెల్లడించారు. అలాగే వచ్చే సంవత్సరం జరగనున్న గోదావరి పుష్కరాల నాటికి పట్టణంలో అవసరమైన అభివృద్ధి పనులను పూర్తి చేసి, మంథని మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. మున్సిపల్ పరిధిలో నూతనంగా ఇళ్ల నిర్మాణం చేపట్టే ప్రజలు తప్పనిసరిగా 5 అడుగుల సెట్‌బ్యాక్ వదిలి నిర్మాణాలు చేపట్టాలని చైర్మన్ గారు సూచించారు. నిబంధనలకు విరుద్ధంగా, సెట్‌బ్యాక్ లేకుండా నిర్మించే కట్టడాలపై మున్సిపల్ నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుని, అవసరమైతే వాటిని తొలగించడం జరుగుతుందని హెచ్చరించారు. అదేవిధంగా రాబోయే రెండు నెలల్లో మంథనిని ప్లాస్టిక్ రహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ప్లాస్టిక్ కవర్లను వినియోగించే వ్యాపారస్తులకు జరిమానాలు విధించడంతో పాటు, నిబంధనలు ఉల్లంఘించిన సందర్భంలో షాప్ లైసెన్స్ రద్దు చేసే చర్యలు కూడా తీసుకుంటామని స్పష్టం చేశారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నియంత్రించడం కేవలం ప్రజలు, వ్యాపారస్తులు, అన్ని వర్గాల వారు సహకరించినప్పుడే ప్లాస్టిక్ నివారణ సాధ్యమవుతుందని చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించి మంథనిని పరిశుభ్రమైన, పర్యావరణహిత పట్టణంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు కుర్ర లింగయ్య, నూకల కమల్, మాచిడి రాజుగౌడ్,మద్దికట్ల స్రవంతి, పోతరబోయిన శ్రీలత, జంబోజు శ్రీమతి, లైశెట్టి రజిత, మారుపాక నిహారిక, పెంటరి రాజు, వేముల లక్ష్మి, యేల్లంకి వంశీధర్ పాల్గొన్నారు.

## ఆర్టీసీ విలీనం కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యం



### - కార్మికుల హక్కుల కోసం టిజేఎంయు పోరాటం - నిర్మల జగ్గారెడ్డి

### - గద గుర్తుకు ఓటేసి హనుమంతును గెలిపించాలని పిలుపు

సంగారెడ్డి, వార్తా వేదిక సూర్య ప్రతి నిధి సెప్టెంబర్ 30 :

ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేసే ప్రక్రియ కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని మాజీ డీసీసీ అధ్యక్షురాలు నిర్మల జగ్గారెడ్డి అన్నారు. ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో టీజేఎంయు రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతుకు మద్దతుగా సంగారెడ్డిలో బుధవారం భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో నిర్మల జగ్గారెడ్డితో పాటు టీపీసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి , సంగారెడ్డి డిపో గౌరవ అధ్యక్షుడు తోపాజి అనంత కిషన్ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా నిర్మల జగ్గారెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేసి తీరుతుందని స్పష్టం చేశారు. ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయాలన్న కార్మికుల ఆకాంక్షను నెరవేర్చేందుకు ఎన్నికల అనంతరం ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను హీనంగా చూసిందని ఆమె విమర్శించారు.కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాడుతున్న హనుమంతు మంచి వ్యక్తి అని పేర్కొన్న నిర్మల జగ్గారెడ్డి, అక్టోబర్ 9న జరిగే ఆర్టీసీ కార్మికుల ఎన్నికల్లో గదా గుర్తుకు ఓటు వేసి హనుమంతును గెలిపించాలని కార్మికులకు పిలుపునిచ్చారు. ఎవరు ఎన్ని చెప్పినా కార్మికుల సమస్యల పరిష్కారం కోసం హనుమంతు చేస్తున్న పోరాటానికి అండగా నిలవాలని కోరారు.ఆర్టీసీ విలీనాన్ని ఇతర సంఘాల నాయకులు అడ్డుకుంటున్నారని టీజేఎంయు రాష్ట్ర కార్యదర్శి అభ్యర్థి హనుమంతు ఆరోపించారు.కార్మికుల అవసరాలను అడ్డుపెట్టుకుని చందాల రూపంలో డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అండతో టీజేఎంయు విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేసిన ఆయన, కార్మికుల సమస్యల పరిష్కారం, ఆర్టీసీని ప్రభుత్వంలో విలీనం చేయడం కోసం తమ సంఘం నిరంతరం పోరాడుతుందని తెలిపారు. సంగారెడ్డిలో నిర్వహించిన ర్యాలీలో పలువురు టీజేఎంయు నాయకులు, ఆర్టీసీ కార్మికులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఏసీబీకి చిక్కిన మున్సిపల్ అధికారులు

### అక్రమ నిర్మాణంపై చర్యలు నిలిపివేసేందుకు రూ.75 వేలు డిమాండ్

### సీనియర్ అసిస్టెంట్ ద్వారా నగదు తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ

### టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి

### ఏసీబీ వలలో సీనియర్ అసిస్టెంట్ ఎలమొని సుదర్శన్



మొయినాబాద్, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య )

అక్రమ నిర్మాణంపై చర్యలు తీసుకోకుండా ఉండేందుకు రూ.75 వేల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న మొయినాబాద్ మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమొని సుదర్శన్ ఏసీబీకి చిక్కారు. బాధితుడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన ఏసీబీ సిటీ రేంజ్--2 డీఎస్పీ గంగసాని శ్రీధర్ బృందం బుధవారం పక్కా ప్రణాళికతో వలపన్ని సుదర్శన్ లంచం తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్నట్లు అధికారులు తెలిపారు.

మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలో బాధితుడు చేపడుతున్న నిర్మాణంపై నోటీసులు, ఇతర చర్యలు తీసుకోకుండా ఉండేందుకు టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి రూ.75 వేలు డిమాండ్ చేసినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని సీనియర్ అసిస్టెంట్ సుదర్శన్ ద్వారా తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. దీంతో బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించడంతో అధికారులు ముందస్తు నిఘా ఏర్పాటు చేశారు.

అనంతరం మున్సిపల్ కార్యాలయం సమీపంలో సుదర్శన్ బాధితుడి నుంచి రూ.75 వేల నగదు తీసుకుంటుండగా ఏసీబీ అధికారులు దాడి చేసి పట్టుకున్నట్లు వెల్లడించారు. అతని వద్ద నుంచి రూ.75 వేల లంచం నగదును స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ వ్యవహారంలో టౌన్ ప్లానింగ్ అధికారిణి గుండు వాణి, సీనియర్ అసిస్టెంట్ ఎలమొని సుదర్శన్‌పై కేసు నమోదు చేసినట్లు ఏసీబీ అధికారులు పేర్కొన్నారు.

ఇద్దరినీ అదుపులోకి తీసుకుని నాంపల్లిలోని ఎస్పీఈ, ఏసీబీ కేసుల ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపరిచి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కేసు దర్యాప్తు కొనసాగుతున్నట్లు వెల్లడించారు. ఫిర్యాదుదారుడి వివరాలను భద్రతా కారణాల దృష్ట్యా గోప్యంగా ఉంచినట్లు తెలిపారు.ఏసీబీ సిటీ రేంజ్--2 డీఎస్పీ గంగసాని శ్రీధర్ మాట్లాడుతూ ఎవరైనా సరే

లంచం డిమాండ్ చేస్తే 1064కు ఫిర్యాదు

ప్రభుత్వ అధికారి ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే వెంటనే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు సమాచారం అందించాలని అధికారులు సూచించారు. ఫిర్యాదుదారుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.



# నల్లగొండ

## పరీక్షల ఒత్తిడిని తగ్గించాలి.. విద్యార్థులను ఆదుకోవాలి టియుటిఎఫ్ డిమాండ్

### రాష్ట్ర అధ్యక్షులు - రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి)

### రాష్ట్ర ప్రధాన కార్యదర్శి - లచ్చిమల్ల వెంకన్న

సికింద్రాబాద్, సెప్టెంబర్ 30(వార్త వేదిక సూర్య)



6వ, 9వ తరగతులకు ఎక్సటర్నల్ ఎవాల్యుయేషన్ నిర్వహించే నిర్ణయాన్ని తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్) రాష్ట్ర అధ్యక్షులు రామినేని వెంకటేశ్వర్లు (ఆర్.వి) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లచ్చిమల్ల వెంకన్న డిమాండ్ చేస్తూ తీవ్రంగా ఖండించారు. ఈ విధానం వల్ల విద్యార్థులపై పరీక్షల ఒత్తిడి, ఆందోళన పెరిగే అవకాశం ఉందని పేర్కొంది. సిసిఈ విధానంలో విద్యార్థులకు భయాందోళనలు లేని విద్య అందించాల్సిన అవసరం ఉందని తెలిపింది. జిల్లాల వారీగా ప్రశ్నపత్రాలు వేర్వేరుగా ఉన్నందున ఫలితాల పోలిక శాస్త్రీయంగా సముచితం కాదని పేర్కొంటూ, విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని 6, 9వ తరగతుల ఎక్సటర్నల్ ఎవాల్యుయేషన్ నిర్ణయాన్ని పునఃపరిశీలించాలని పేర్కొన్నారు.

## జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యం

### టీయూడబ్ల్యూజే(143) జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య )



జర్నలిస్టుల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా టీయూడబ్ల్యూజే(143) పనిచేస్తోందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు గుండగోని జయశంకర్ గౌడ్ అన్నారు. బుధవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో నూతనంగా ఎన్నికైన టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల కమిటీని అభినందించిన అనంతరం ఆయన మాట్లాడారు. జర్నలిస్టుల సంక్షేమం కోసం గతంలో హెల్త్ కార్డుల సాధనతో పాటు మృతి చెందిన జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక సాయం, వారి పిల్లల విద్యకు చేయూత అందించినట్లు తెలిపారు. కరోనా సమయంలోనూ అల్లం నారాయణ ఆధ్వర్యంలో కరోనా బారిన పడిన జర్నలిస్టులకు ఆర్థిక సహాయం అందించిన విషయాన్ని గుర్తు చేశారు. ప్రస్తుతం జర్నలిస్టుల హెల్త్ కార్డులు కొన్ని ఆసుపత్రుల్లోనే పరిమితంగా అమలవుతున్నాయని, రాష్ట్రంలోని అన్ని ఆసుపత్రుల్లో కార్డులు చెల్లుబాటు అయ్యేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో జర్నలిస్టులకు కూడా క్యాష్‌లెస్ వైద్య సేవలు అందించాలని కోరుతూ గురువారం రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించే పోస్టుకార్డు కార్యక్రమంలో జర్నలిస్టులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

**నూతన కమిటీకి అభినందనలు**

టీయూడబ్ల్యూజే(143) నల్లగొండ మండల నూతన అధ్యక్షుడిగా చిక్కుల యాదగిరి (ఆంధ్రప్రభ), ప్రధాన కార్యదర్శిగా పేరం సుభాష్ (వార్తా వేదిక సూర్య) ఎన్నికైన సందర్భంగా వారిని జిల్లా అధ్యక్షుడు జయశంకర్ గౌడ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు గోలి విజయ్‌కుమార్, నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్, నరసింహమూర్తి, జిన్నే శ్రీనివాసరెడ్డి, పోగుల రమేష్, ముచ్చర్ల శ్రీనివాస్, కారింగు వెంకన్న, ఎర్రబెల్లి ఉపేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## చేనేత సహకార సంఘం అభివృద్ధి కార్మికుల సంక్షేమనికి కృషి

### అధ్యక్షులు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం

గట్టుప్పల.సెప్టెంబర్ 30.వార్త వేదిక సూర్య,:




చేనేత సహకార సంఘం అబివృద్ధికి కార్మికుల సంక్షేమనికి కృషి చేస్తానని సంఘం అధ్యక్షులు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం అన్నారు.బుధవారం చేనేత సహకార సంఘం 75వ వార్షిక మహాసభ అధ్యక్షులు కర్నాటి వజ్రమ్మ వెంకటేశం అధ్యక్షతన జరిగిన సంఘం సభ్యులతో సమావేశం నిర్వహించారు.ముఖ్య అతిథిగా పాల్గొన్నా మాజీ ఆప్కో డైరెక్టర్ కర్నాటి వెంకటేశం మాట్లాడుతూ నూతన డిజైన్లతో నాణ్యత కలిగిన ఉత్పత్తులు చేయాలన్నారు. సంఘల అభివృద్ధికి కార్మికుల సంక్షేమనికి ప్రభుత్వం దృష్టి సారించాలని సంఘం అభివృద్ధి పథంలో కొనసాగాలని ఆకాంక్షించారు. ఉమ్మడి జిల్లాలో మొదటి స్థానంలో చేనేత రంగం నడుస్తోందని అన్నారు.వృత్తి లో కొనసాగుతున్న కార్మికులకు సంఘం ఆధ్వర్యంలో నూలు అందజేసి పని కల్పిస్తామని అర్హులైన ప్రతి కార్మికుడికి జియో ట్యాగింగ్ అందజేసెల కృషి చేస్తామని అన్నారు.ప్రభుత్వలు చేనేత రంగంపై శ్రద్ధ చూపకపోవడంతో కార్మికులకు పని కల్పించలేని పరిస్థితి ఏర్పడిందని అన్నారు.లోటు బడ్జెట్ తో నిర్వీర్యమైన సంఘనికి పూర్వవైభవం కోసం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ నామని జగన్నాథం,మాజీ జడ్పీటిసి నామని గోపాల్, సింగిల్ విండో చెర్మెన్ చేరుపల్లి ఆంజనేయులు,ఉపాధ్యక్షుడు పిషికే రాంబాబు, కార్యదర్శి దోర్నాల నరేందర్, కోశాధికారి జెల్ల మహాలక్ష్మి,డైరెక్టర్లు చేరుపల్లి చంద్రమోలి,నామని వెంకటేశం,నారని జగన్, సామల యాదయ్య, చిలుకురి విజయలక్ష్మి యువజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, గంజి కృష్ణయ్య,తిరాందాసు ఆనంద్,కర్నాటి శ్రీనివాస్, గుర్రం సత్తయ్య, చేరుపల్లి సత్తయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఏబీవీపీ నగర కార్యదర్శిగా ఇస్లావత్ మహేష్

దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య):-



విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ, దేశం కోసం ఆలోచించే ఏకైక విద్యార్థి సంఘం ఏబీవీపీ అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో బుధవారం నూతన నగర కార్యవర్గం ఎన్నిక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సంయుక్త కార్యదర్శి, నల్లగొండ జిల్లా సంఘటన మంత్రి ఎడ్ల నరేష్ తేజ మాట్లాడుతూ, అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ 1949 జూలై 9న ఢిల్లీలోని విశ్వవిద్యాలయంలో ఒక ప్రొఫెసర్ మరియు నలుగురు విద్యార్థులతో ప్రారంభమైందని తెలిపారు. నేడు దేశవ్యాప్తంగా విస్తరించి, లక్షలాది మంది విద్యార్థులను కలుపుకొని పనిచేస్తున్న అతిపెద్ద విద్యార్థి సంస్థగా ఏబీవీపీ ఎదిగిందన్నారు. విద్యార్థుల్లో దేశభక్తిని పెంపొందిస్తూ, విద్యార్థులు దేశం గురించి ఆలోచించే విధంగా వారిని తీర్చిదిద్దడమే ఏబీవీపీ ప్రధాన లక్ష్యమని అన్నారు. విద్యార్థి సమస్యల పరిష్కారంతో పాటు సామాజిక బాధ్యత, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను విద్యార్థుల్లో పెంపొందించేందుకు ఏబీవీపీ నిరంతరం పనిచేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా కొండమల్లేపల్లి నూతన నగర కార్యవర్గాన్ని ప్రకటించి, నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పలు కళాశాలల్లో ఏబీవీపీ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన నగర కార్యవర్గం నగర కార్యదర్శి: ఇస్లావత్ మహేష్ జాయింట్ సెక్రటరీలు నూతనగంటి గణేష్, రామావత్ లక్ష్మణ్, రామావత్ అజయ్, ముష్టిపల్లి అజయ్, రోజా, కావే వైస్ ప్రెసిడెంట్లు మౌనిక, మల్లీశ్వరి, శిరీష, కార్తీక్, మధు, అఖిల్ నగర గర్ల్స్ ఇన్‌చార్జ్ ఆర్. వాణి నగర స్టూడెంట్స్ ఫర్ సేవ ( ఎస్ ఎఫ్ ఎస్ ) బి. శిరీష నగర క్రీడల కన్వీనర్: ఆర్. సిద్ధు ఈ కార్యక్రమంలో దమ్ము జమ్మితీష్, చేపూరి కార్తీక్, ఐత రాజు కొండల్, రాహుల్, రాకేష్ తదితరులు పాల్గొన్నారు






## స్థల పరిశీలన చేసిన అధికారులు,నాయకులు"

### దేవరకొండ శాసనసభ్యులు నేనావత్ బాలునాయక్ ఆదేశాలమేరకు

దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్తా వేదిక సూర్య ):-

బుధవారం రోజున గుడిపల్లి మండలకేంద్రంలోని ఆంజనేయస్వామి గుడి ప్రక్కన ఉన్న .సర్వే నెంబర్:22 లో (గ్రామకంఠం) ఫుడ్ స్టోరేజ్ గోదాం(0-10 గుంటలు),మండల మహిళా సమాఖ్య భవనం(0-6 గుంటలు),గ్రామ మహిళా సమాఖ్య భవనం-1(0-3 గుంటలు),గ్రామ మహిళా సమాఖ్య భవనం-2(0-3 గుంటలు)" మొత్తం (0-22 గుంటలు) భూమి కేటాయిస్తూ గుడిపల్లి మండల తహశీల్దార్ బండి దీవెన మధుహాసిని అధికారులు,స్థానిక నాయకులతో కలసి స్థల పరిశీలన చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ కొట్టె వెంకటేశ్వర్లు గ్రామపాలన అధికారి పూర్ణచందర్ రావు అసిస్టెంట్ సర్వేయర్ చేగొండి శంకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మార్కెట్ కమిటి డైరక్టర్ భూతం సైదులు ఉప సర్పంచ్ అర్వపల్లి శ్రీనయ్య మాజీ సర్పంచ్ మోపూరి ఆంజనేయులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇటికాల జగన్ మోహన్ రెడ్డి,చాట్లపర్తి రుక్మారెడ్డి, బోయ సుధాకర్ రెడ్డి,వర్కాల దామోదర్ రెడ్డి,బండారు యాదయ్య,భూతం పెద్ద సైదులు,గోలి రవి తదితరులు పాల్గొన్నారు

## పల్లా జంగారెడ్డి మృతదేహానికి ఎమ్మెల్యే బాలు నాయక్ నివాళులు

### కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎమ్మెల్యే

దేవరకొండ సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):-



దేవరకొండ మండలం పద్మట్‌పల్లి గ్రామానికి చెందిన పల్లా శ్రీనివాస్ రెడ్డి (రెడ్డి బుక్ సెంటర్) గారి తండ్రి పల్లా జంగారెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం వారి స్వగ్రామమైన పద్మట్‌పల్లికి చేరుకున్నారు. ఈ సందర్భంగా పల్లా జంగారెడ్డి గారి మృతదేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. పల్లా జంగారెడ్డి మృతి కుటుంబ సభ్యులకు, బంధుమిత్రులకు తీరని లోటని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పిస్తూ, వారి కుటుంబానికి తన సానుభూతి ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. ఎమ్మెల్యే వెంట దేవరకొండ మండల పార్టీ అధ్యక్షులు మారుపాకుల సురేష్ గౌడ్, దొండేటి మల్లారెడ్డి, స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొని పల్లా జంగారెడ్డి గారికి నివాళులు అర్పించారు

## పల్లా జంగారెడ్డి మృతి బాధాకరం

### -- దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్

దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య):-



దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ నాయకులు పల్లా శ్రీనివాస్ రెడ్డి తండ్రి పల్లా జంగారెడ్డి మృతి బాధాకరమని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.బుధవారం పడమటిపల్లి గ్రామంలో పల్లా జంగారెడ్డి మృతదేహానికి రమావత్ రవీంద్ర కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. మృతుడి కుటుంబానికి ధైర్యం కల్పిస్తూ, ఈ కష్టకాలంలో కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని అన్నారు. ఆయన వెంట పిఎసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు టీవీఎన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చింతపల్లి సుభాష్, స్థానిక సర్పంచ్ పల్లా శ్రీకాంత్ రెడ్డి,రామస్వామి, యాదయ్య,తదితరులు ఉన్నారు.

## ఆమంచ అంజయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బాలు నాయక్

దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్తా వేదిక సూర్య ):-



దేవరకొండ పట్టణం ఒకటో వార్డుకు చెందిన ఆమంచ అంజయ్య ఇటీవల మృతి చెందిన విషయం తెలుసుకున్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ బుధవారం ఆయన నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు ఈ సందర్భంగా ఆమంచ అంజయ్య మృతికి సంతాపం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే. ఆయన మృతి బాధాకరమని, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ విషాద సమయంలో కుటుంబ సభ్యులకు మనోధైర్యంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పున్న వెంకటేశ్వర్లు, మారుపాకుల సురేష్ గౌడ్, పొన్నెబోయిన సైదులు యాదవ్, హనుమంతు సాయిచంద్ర గౌడ్, జర్పుల బధ్య నాయక్, అంకూరి ప్రసాద్, వాంకునావత్ పాపా నాయక్, సన్నాయిల ఉమామహేశ్వర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# క్రీడలకు అండగా నేనావత్ దేవరన్ నాయక్

### 70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు భోజన సౌకర్యం.. విజేతలకు బహుమతులు

### నల్లగొండ జిల్లా ఆరు నియోజకవర్గాల నుంచి తరలివచ్చిన క్రీడాకారులు

### దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీతో పాటు ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేస్తాం ఎమ్మెల్యే బాలు నాయక్



దేవరకొండ సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):-

దేవరకొండ క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తాయని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. విద్యార్థులు, యువత క్రీడల్లో రాణించేలా ప్రోత్సహించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు దేవరకొండలో నిర్వహిస్తున్న 70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీలకు ఎమ్మెల్యే బాలు నాయక్ గారి కుమారుడు నేనావత్ దేవరన్ నాయక్ సహకారం అందిస్తున్నారు పోటీల్లో పాల్గొంటున్న క్రీడాకారులకు భోజన సౌకర్యం కల్పించడంతో పాటు విజేత జట్లకు బహుమతులు అందించే బహుమతుల ధాతగా దేవరన్ నాయక్ వ్యవహరిస్తున్నారు. క్రీడాకారులను ప్రోత్సహించడంలో దేవరన్ నాయక్ గతంలోనూ ముందుండేవారని, ఇలాంటి క్రీడా కార్యక్రమాలకు తనవంతు సహకారం అందిస్తూ యువతను క్రీడల వైపు ప్రోత్సహిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు.

ఆరు నియోజకవర్గాల నుంచి క్రీడాకారులు

70వ ఎస్ జి ఎఫ్ జిల్లాస్థాయి కబడ్డీ పోటీల్లో దేవరకొండ, నల్లగొండ, నకిరేకల్, నాగార్జునసాగర్, మునుగోడు, మిర్యాలగూడ నియోజకవర్గాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటున్నారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన క్రీడాకారులు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొంటూ తమ ప్రతిభను చాటుతున్నారు.

దేవరకొండలో స్పోర్ట్స్ అకాడమీతో పాటు ఇండోర్ స్టేడియం

దేవరకొండ ప్రాంతంలో క్రీడలకు ఉన్న ఆదరణను దృష్టిలో పెట్టుకొని స్పోర్ట్స్ అకాడమీ ఏర్పాటు చేయబోతున్నామని ఎమ్మెల్యే బాలు నాయక్ వెల్లడించారు. అదే విధంగా దేవరకొండలో ఇండోర్ స్టేడియం ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకోబోతున్నామని తెలిపారు

కబడ్డీతో పాటు బ్యాడ్మింటన్, వాలీబాల్, బాస్కెట్‌బాల్ తదితర ఇండోర్ క్రీడల్లో యువత శిక్షణ పొందేందుకు అవసరమైన వసతులు కల్పించడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని క్రీడా ప్రతిభను వెలికితీసి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు.

రూ.9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్

దేవరకొండ ప్రాంతంలో విద్యా రంగాన్ని మరింత అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు. ఇందులో భాగంగా రూ.9.60 కోట్లతో తెలంగాణ పబ్లిక్ స్కూల్ నిర్మాణం చేపడుతున్నామని చెప్పారు.

విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన మౌలిక వసతులు, క్రీడా సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి రూ.2.50 కోట్లుదేవరకొండలోని ప్రభుత్వ జూనియర్ కాలేజీ అభివృద్ధికి రూ.2.50 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు

దేవరకొండలోనే మోటార్ వెహికిల్ రిజిస్ట్రేషన్ సేవలు

ప్రజలకు పరిపాలనా సేవలను మరింత చేరువ చేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. గతంలో మోటార్ వెహికిల్ రిజిస్ట్రేషన్ వంటి పనుల కోసం దేవరకొండ ప్రాంత ప్రజలు మిర్యాలగూడకు వెళ్లాల్సి వచ్చేదని ప్రస్తుతం దేవరకొండలోనే ఈ సేవలు అందుబాటులోకి రావడం వల్ల ప్రజలకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా అవుతున్నాయని తెలిపారు

# అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి

### ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులతో ఎమ్మెల్యే బాలు నాయక్ సమీక్ష

### పట్టణం నుంచి గ్రామాలు, తండాల వరకు ప్రజల సమస్యలు పరిష్కరించాలి



దేవరకొండ సెప్టెంబర్ 30( వార్తా వేదిక సూర్య ):-

దేవరకొండ నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇవ్వాలని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆర్అండ్‌బీ, పంచాయతీరాజ్, విద్యుత్ శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా శాఖల పరిధిలో గతంలో చేపట్టిన పనులు, ప్రస్తుతం కొనసాగుతున్న పనులు, పెండింగ్‌లో ఉన్న పనులతో పాటు కొత్తగా చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై అధికారులతో చర్చించారు. ఆర్అండ్‌బీ శాఖ పరిధిలో రహదారుల నిర్మాణం, మరమ్మతులు, వంతెనలు, కల్వర్టుల పనులను వేగవంతం చేయాలని, దెబ్బతిన్న రోడ్లను గుర్తించి మరమ్మతులు చేపట్టాలని సూచించారు.

పంచాయతీరాజ్ శాఖ పరిధిలో గ్రామాలు, తండాల్లో సీసీ రోడ్లు, అంతర్గత రహదారులు, డ్రైనేజీ తదితర మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి సారించాలని చెప్పారు. పూర్తికాని పనులను త్వరగా పూర్తి చేసి, అవసరమైన కొత్త పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు.

విద్యుత్ శాఖ పరిధిలో విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లు, విద్యుత్ లైన్లు, వీధి దీపాలు, విద్యుత్ సరఫరా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. తరచూ సమస్యలు ఎదురవుతున్న ప్రాంతాలను గుర్తించి శాశ్వత పరిష్కారం చూపాలని చెప్పారు నియోజకవర్గంలోని దేవరకొండ పట్టణం, మండల కేంద్రాలు, గ్రామాలు, తండాల్లో ప్రజలకు అవసరమైన పనులను క్షేత్రస్థాయిలో గుర్తించి ప్రాధాన్యత క్రమంలో పూర్తి చేయాలని ఎమ్మెల్యే బాలునాయక్ అధికారులకు సూచించారు.

ప్రజల అవసరాలకు అనుగుణంగా అధికారులు సమన్వయంతో పనిచేసి అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, పనుల్లో నాణ్యతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు

# క్రీడాకారులకు అన్ని వసతులతో ఔట్‌డోర్ స్టేడియం



దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్తా వేదిక సూర్య):-

తాటికోల్ రోడ్డులో స్థల పరిశీలన చేసిన ఎమ్మెల్యే బాలు నాయక్ రాత్రివేళల్లోనూ క్రీడలు ఆడేలా లైటింగ్ ఏర్పాటు చేయాల దేవరకొండ పట్టణంలోని తాటికోల్ రోడ్డు పెంచికల్ పహాడ్ ప్రాంతంలో క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు ఆడేందుకు ఔట్‌డోర్ స్టేడియం ఏర్పాటు కోసం దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అధికారులతో కలిసి స్థల పరిశీలన చేశారు ఈ సందర్భంగా ప్రతిపాదిత స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే.. క్రీడాకారులకు, ప్రేక్షకులకు అవసరమైన అన్ని సౌకర్యాలతో స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని అధికారులకు సూచించారు

రాత్రివేళల్లోనూ క్రీడలకు అవకాశం

స్టేడియం చుట్టూ హైమాస్ట్ లైట్లు, ఫ్లడ్‌లైట్లను ఏర్పాటు చేసి రాత్రివేళల్లోనూ క్రికెట్‌తో పాటు ఇతర క్రీడలు నిర్వహించుకునేలా ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. విద్యార్థులు, యువతకు ఉదయం మాత్రమే కాకుండా సాయంత్రం, రాత్రి వేళల్లోనూ క్రీడా సాధనకు అవకాశం ఉండేలా సౌకర్యాలు కల్పించాలన్నారు.

ప్రేక్షకులకు గ్యాలరీ.. క్రీడాకారులకు సౌకర్యాలు

స్టేడియం చుట్టూ ప్రేక్షకులు కూర్చొని ఆటలను వీక్షించేలా సీటింగ్ గ్యాలరీలు ఏర్పాటు చేయాలని సూచించారు. క్రీడాకారుల కోసం డ్రెస్సింగ్ రూములు, విశ్రాంతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, ప్రథమ చికిత్స కేంద్రం, పరికరాల భద్రపరిచే గదులు వంటి అవసరమైన సౌకర్యాలను ఏర్పాటు చేయాలని అధికారులతో చర్చించారు

క్రికెట్ మైదానంతో పాటు వాలీబాల్, కబడ్డీ తదితర క్రీడలకు అనువైన సౌకర్యాలు కల్పించేలా సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఎమ్మెల్యే తెలిపారు. భవిష్యత్తులో పెద్దస్థాయి పోటీలు నిర్వహించుకునే విధంగా స్టేడియాన్ని అభివృద్ధి చేయాలని సూచించారు.

యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడమే లక్ష్యం

దేవరకొండ ప్రాంతంలో ఎంతోమంది విద్యార్థులు, యువత క్రీడలపై ఆసక్తి చూపుతున్నారని ఎమ్మెల్యే బాలు నాయక్ అన్నారు. వారికి సరైన మైదానం, శిక్షణ, మౌలిక వసతులు అందుబాటులోకి తీసుకురావడం ద్వారా స్థానిక క్రీడా ప్రతిభను వెలికితీయవచ్చున్నారు

ప్రతిపాదిత ఔట్‌డోర్ స్టేడియాన్ని క్రీడాకారులకు ఉపయోగపడేలా, ప్రేక్షకులకు సౌకర్యవంతంగా, అన్ని మౌలిక వసతులతో కూడిన ఆధునిక క్రీడా వేదికగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు

ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, మారుపాకుల సురేష్ గౌడ్ ఎన్ వి టి హనుమంతు సాయిచంద్ర గౌడ్, జర్పుల బధ్యా నాయక్, వాంకునావత్ పాపా నాయక్, సన్నాయిల ఉమామహేశ్వర్, రామావత్ బాబురాం నాయక్ తదితరులు పాల్గొన్నారు

## పాస్టర్, అతని కుటుంబం పై దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

### పెదామాము డేవిడ్ రాజు



నల్గొండ టౌన్ సెప్టెంబర్ 30 వార్తా వేదిక సూర్య

సొంత గృహంలో ప్రార్థనలు చేసుకుంటున్నా పాస్టర్ కుటుంబం పై మహిళల, యువకులపై దాడి చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని యునైటెడ్ దళిత క్రిస్టియన్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెదామాము డేవిడ్ రాజు, సాగర్ నియోజక వర్గ పాస్టర్ ఫెలోషిప్ అధ్యక్షుడు దుబ్బ డేవిడ్ రాజ్ అధికారులను కోరారు. బుధవారం నల్లగొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్కు వినతిపత్రం సమర్పించి అనంతరం. కలెక్టరేట్ ఆవరణలో యు డి సి ఎఫ్ ఆధ్వర్యంలో క్రైస్తవులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చింతపల్లి మండలం కుర్మేడు గ్రామం లో ఒక పాస్టర్ పై కొంతమంది యువకులు వారి వసతి గృహం లో ప్రార్థన చేస్తుండగా పాస్టర్ కుటుంబం అక్కడ ఉన్న మహిళలపై , యువకుల పై దాడి చేశారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. క్రైస్తవులు జనావాసాల దగ్గర ప్రార్థన చేసుకోవడం నేరం గా చూడటం సరే ఇది కాదన్నారు. ఇది అన్యమత ప్రచారం గా భావించి గృహాల్లో అనేకులు వచ్చి రాళ్ళు విసిరి, గృహం లోని కిటికీలు , సామాను లు ధ్వంసం చేసి, అక్కడ బయాంత్రతుల కు సృష్టించడం చట్టరీత్యా నేరమన్నారు . ఈ దాడులు క్రైస్తవులందరి మనోభావాలు దెబ్బతీసేలా ఉన్నాయని క్రైస్తవుల పై దాడులు చేయడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. భవిష్యత్తులో క్రైస్తవులపై ఇలాంటి దాడులు జరిగితే సహించబోమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హాలియా మండల అధ్యక్షులు ఏపీ ప్రభాకర్, నిడమనూరు మండలం అధ్యక్షులు యోహాను, వైస్ ప్రెసిడెంట్ బొజ్జ విజయ రాజు, పాస్టర్ జీవన్, రవి కుమార్, ఎలీషా రావు, రాజ్ పాల్ క్రిస్టియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మణపురం ప్రాజెక్టును పూర్తి చేసి ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలి

### --- రైతుల పంటలకు గిట్టుబాటు ధర, రుణమాఫీ అమలు చేయాలి -- నాంపల్లి చంద్రమౌళి

నాంపల్లి సెప్టెంబర్ 30(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం నవంబర్ 15 నుంచి 20 వరకు నల్లగొండ జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల సందర్భంగా నల్లగొండలో లక్ష మందితో నిర్వహించే రైతు బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి నాంపల్లి చంద్రమౌళి రైతులకు పిలుపునిచ్చారు

మహాసభల ప్రచార కార్యక్రమంలో భాగంగా నాంపల్లి మండలం మేళ్ల వాయి గ్రామంలో రైతులను కలిసి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి మాట్లాడుతూ రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై దేశవ్యాప్తంగా చర్చించి, భవిష్యత్ పోరాటాలకు కార్యాచరణ రూపొందించేందుకు అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభలు జరుగుతున్నాయని తెలిపారు.

నాంపల్లి మండల రైతాంగానికి ప్రధానమైన లక్ష్మణాపురం ప్రాజెక్టును వెంటనే పూర్తి చేసి, ప్రతి ఎకరాకు సాగునీరు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రాజెక్టుల నిర్మాణంలో జాప్యం వల్ల రైతులు సాగునీటి కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ప్రభుత్వం తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు. రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి వాసిపాక ముత్తిలింగం, మాట్లాడుతూ

రైతాంగం ఎదుర్కొంటున్న సాగునీరు, తాగునీరు, గిట్టుబాటు ధర, పంట నష్టం, రుణభారం, విద్యుత్, విత్తనాలు, ఎరువులు, మార్కెట్ సమస్యలు తదితర అంశాలపై పోరాటాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.ఈ సమస్యలపై రైతాంగాన్ని ఐక్యం చేసేందుకు నిర్వహిస్తున్న అఖిల భారత రైతు సంఘం 36వ మహాసభల ప్రచార కార్యక్రమాలను గ్రామగ్రామాన విస్తృతంగా నిర్వహిస్తున్నామని తెలిపారు. నవంబర్ 15 నుంచి 20 వరకు నల్లగొండలో జరిగే మహాసభలను, లక్ష మందితో నిర్వహించే రైతు బహిరంగ సభను రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ అధ్యక్షుడు కొమ్ము లక్ష్మయ్య, సిఐటియు మండల కన్వీనర్ ఎదుళ్ళ సునీత మండల కమిటీ సభ్యులు కొమ్ము ముఖేష్ కుందేళ్ళ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు

## పట్టభద్రులు ( గ్రాడ్యుయేట్లు) ప్రతీ ఒక్కరూ ఓటు హక్కును నమోదు చేసుకోవాలి : జాలే నరసింహారెడ్డి

దేవరకొండ సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య):-

తెలంగాణ రాష్ట్రంలో త్వరలో పట్టభద్రుల (గ్రాడ్యుయేట్లు) ఎమ్మెల్సీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతీ ఒక్కరూ ఓటు నమోదు చేసుకోవాలని సూచించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు పిసిసి సభ్యులు పిఎసిఎస్ చైర్మన్ జాలే నరసింహారెడ్డి నమోదు ప్రక్రియ సెప్టెంబర్ 28/2026 నుండి ప్రారంభమైంది చివరి తేదీ నవంబర్ 06/2026 వరకు అర్హత కలిగిన వారు నవంబర్ 01 2026 నాటికి డిగ్రీ పూర్తి చేసి మూడేళ్లు పూర్తి అయి ఉండాలని తెలిపిన నరసింహారెడ్డి అదే విధంగా గతంలో ఓటు వేసిన వారు కూడా ఇప్పుడు తప్పనిసరిగా ఫారం18 ద్వారా దరఖాస్తు చేసుకోవాలని ప్రత్యేకంగా సూచించారు.

## కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు అన్యాయం

### మాదిగలకు తగిన ప్రాధాన్యం కల్పించాలి

### ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాదిగ

దేవరకొండ సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య ):-

కాంగ్రెస్ పార్టీలో మాదిగలకు తగిన ప్రాధాన్యం, రాజకీయ అవకాశాలు కల్పించడం లేదని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాదిగ ఆవేదన వ్యక్తం చేశారు. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తున్న మాదిగ నాయకులు, కార్యకర్తలకు పదవులు, నామినేటెడ్ పోస్టులు, ఇతర రాజకీయ అవకాశాల్లో తగిన ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు.

మాదిగల సమస్యలను పార్టీ అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్లి, సామాజిక న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. దేవరకొండ నియోజకవర్గం వ్యాప్తంగా ఎస్టీ లంబాడి తర్వాత మాదిగ జనాభా ఎక్కువగా ఉన్నప్పటికీ కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి నామినేటెడ్ పార్టీ పోస్టులలో మాదిగలకు తీవ్ర అన్యాయం జరిగిందని మాదిగలకు సముచిత ప్రాధాన్యం కల్పిస్తే పార్టీ బలోపేతానికి మరింత కృషి చేస్తామని మండల అధ్యక్షుడు ఆడ్డర్ సతీష్ మాదిగ పేర్కొన్నారు

## ఆర్టిఐ పోస్టర్ను ఆవిష్కరించిన అడిషనల్ కలెక్టర్ జే శ్రీనివాస్

నల్లగొండ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య )



అక్టోబర్ 7 న రవీంద్ర భారతిలో తెలంగాణ ప్రభుత్వ భాషా సాంస్కృతిక శాఖ వారి సౌజన్యంతో జరగనున్న సమాచార హక్కు చట్టం సాధన కమిటీ ఆవిర్భావ దినోత్సవం, అవగాహన సదస్సు పోస్టర్ను బుధవారం నల్గొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ జె శ్రీనివాస్ మాట్లాడుతూ.. ప్రజలకు ఆర్టిఐ మీద అవగాహన సదస్సులు నిర్వహించడం చాలా మంచి పరిణామం అని, ప్రజలు అడిగే ఆర్టీఐ ప్రశ్నలకు అధికారులు తగిన సమయంలో సమాధానం ఇవ్వడం ప్రభుత్వ అధికారుల బాధ్యత అని ఆయన అన్నారు. ఆర్టీఐ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నల్గొండ జిల్లా ఆర్టిఐ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం జిల్లా అధ్యక్షులు సిద్ధం వెంకన్న మాట్లాడుతూ.. రవీంద్రభారతిలో అక్టోబర్ 7 న జరిగే ఆవిర్భావ దినోత్సవం, అవగాహన సదస్సు మా జాతీయ అధ్యక్షులైన డాక్టర్ చంటి, జాతీయ ప్రధాన కార్యదర్శి మల్లం వెంకటేష్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షురాలు సూర స్రవంతి ఆధ్వర్యంలో నిర్వహించడం జరుగుతున్నదని చెప్పారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ఆర్టిఐ కమిషనర్లను కూడా పిలవడం జరిగిందని అన్నారు. మేధావులు, సంఘసంస్కర్తలు, విద్యార్థులు, ప్రజలు అందరూ ఆహ్వానితులే అని అన్నారు.ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కర్నాటి రాజేష్, జిల్లా కన్వీనర్ వద్ది దుర్గయ్య, జిల్లా ఉపాధ్యక్షులు బైరు రవి, జిల్లా సెక్రటరీలు తక్కెళ్ళపల్లి విజయ్ కుమార్,జంగిలి రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY
సంపుటి : 2
సంచిక : 133
గురువారం
01 అక్టోబర్ 2026

## రక్తం దానం మహాదానం

### రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమార్

**నాగర్ కర్నూల్ సెప్టెంబర్ 30 ( వార్త వేదిక సూర్య ) :**



నాగర్ కర్నూల్ జిల్లా జాతీయ స్వచ్ఛంద రక్తదాతల దినోత్సవం సందర్భంగా రక్తదానంపై సమాజంలో, ముఖ్యంగా యువతలో విస్తృత అవగాహన పెరగాలని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ స్వచ్ఛంద రక్తదానానికి ముందుకు రావాలని యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ దామగట్ల కుమార్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రమాదాలు, శస్త్రచికిత్సలు, ప్రసవాలు, ఇతర అత్యవసర వైద్య పరిస్థితుల్లో సకాలంలో రక్తం అందుబాటులో ఉండటం ప్రాణాలను కాపాడటంలో కీలకమని తెలిపారు. ఆరోగ్యంగా, రక్తదానానికి అర్హత ఉన్న యువత తమ పుట్టినరోజులు, వివాహ వార్షికోత్సవాలు వంటి ప్రత్యేక సందర్భాలను రక్తదానం ద్వారా మరింత అర్థవంతంగా, చిరస్మరణీయంగా మార్చుకోవాలని సూచించారు. జిల్లాలో అత్యవసర సమయాల్లో రక్త కొరత తలెత్తకుండా ఉండేందుకు యువత, విద్యార్థులు, స్వచ్ఛంద సేవా సంస్థల ప్రతినిధులు రక్తదాన శిబిరాల్లో పెద్ద సంఖ్యలో పాల్గొని, స్వచ్ఛంద రక్తదాన ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయాలని దామగట్ల కుమార్ కోరారు.

## 60వ డివిజన్‌లో సీసీ రోడ్డు పనులకు శ్రీకారం..

### ప్రారంభించిన మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్...

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య ):**



మహబూబ్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 60వ డివిజన్‌లో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులకు నగర మేయర్ గుమ్మల మమత శ్రీనివాస్ ముదిరాజ్ శ్రీకారం చుట్టారు. స్థానిక కార్పొరేటర్ ఉమర్ కొత్వాల్‌తో కలిసి ఆమె పనులను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ నగరంలోని ప్రతి డివిజన్‌లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రోడ్డు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక కాలనీవాసులు పాల్గొన్నారు.

## సేవాభావంతో విద్యను అభ్యసించాలి

### ర్యాగింగ్, డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

### -- ఎస్పీ డి.జానకి, ఐపీఎస్

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య ):**

వైద్య విద్యార్థులు క్రమశిక్షణ, మానవతా విలువలు, సేవాభావంతో విద్యను అభ్యసించాలని జిల్లా ఎస్పీ డి.జానకి సూచించారు. బుధవారం ప్రభుత్వ వైద్య కళాశాలలో యాంటీ ర్యాగింగ్, మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ సీనియర్లు, జూనియర్లు పరస్పరం గౌరవించుకుంటూ స్నేహపూర్వకంగా మెలగాలని సూచించారు. విద్యార్థులను అవమానించడం, భయపెట్టడం లేదా మానసికంగా, శారీరకంగా వేధించడం ర్యాగింగ్ కిందకు వస్తుందని, ఇలాంటి చర్యలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. మాదకద్రవ్యాలకు విద్యార్థులు పూర్తిగా దూరంగా ఉండాలని, డ్రగ్స్ వినియోగం, విక్రయం, సరఫరాకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని తెలిపారు. భవిష్యత్ వైద్యులుగా సేవాభావం, బాధ్యతతో ముందుకు సాగాలని సూచించారు. కార్యక్రమంలో ప్రభుత్వ వైద్య కళాశాల డైరెక్టర్ డాక్టర్ రమేష్, వైస్ ప్రిన్సిపాళ్లు డాక్టర్ కిరణ్మయి, డాక్టర్ లక్ష్మి, డాక్టర్ శ్రీకాంత్, ఇన్‌స్పెక్టర్ కృష్ణయ్య, ఎస్ఐ విజయ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో ఎస్పీ వార్షిక తనిఖీ

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య ):**

జిల్లా ఎస్పీ డి.జానకి, ఐపీఎస్ బుధవారం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో వార్షిక తనిఖీ నిర్వహించారు. స్టేషన్‌లోని కేసు రికార్డులు, చలాన్లు, పెండింగ్ కేసులు, వాహన తనిఖీలు, ప్రమాదాల వివరాలు, సిబ్బంది విధుల కేటాయింపులను పరిశీలించారు. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రధాన కూడళ్లలో రద్దీ నియంత్రణపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకు న్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నిబంధనల ప్రకారం నిర్వహిం చాలని సూచించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి విధుల్లో ఎదురవుతున్న సమస్యలను తెలుసుకున్నారు. ట్రాఫిక్ విధుల్లో నిరంతరం దుమ్ము, పొగ, వాయు కాలుష్యానికి గురయ్యే అవకాశం ఉన్నందున ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన ట్రాఫిక్ సేవలు అందిస్తూ రోడ్డు భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు. ఈ తనిఖీలో డీఎస్పీ రమ ణారెడ్డి, ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్‌రాజేందర్‌రెడ్డి, ఎస్ఐలు, ఏఎస్ఐలు పాల్గొన్నారు.

## మల్కాపురంలో కలకలం.. ముగ్గురిపై కత్తితో దాడి

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**



మక్కజొన్నలు ఆరబెట్టిన రోడ్డుపై ట్రాక్టర్ నడిపిన విషయమై జరిగిన వివాదం కత్తితో దాడికి దారితీసిన ఘటన చౌడాపూర్ మండలం మల్కాపురం గ్రామంలో చోటుచేసుకుంది. బాధితురాలు కంకట్ల లక్ష్మమ్మ తెలిపిన వివరాల ప్రకారం.. సెప్టెంబర్ 29 రాత్రి సుమారు 7.30 గంటల సమయంలో అంజనేయస్వామి దేవాలయం సమీపంలోని వాటర్ ట్యాంకు పక్కన ఉన్న సీసీ రోడ్డుపై మక్కజొన్నలు ఆరబెట్టారు.

అదే గ్రామానికి చెందిన చిన్న కుర్వ చందు తన ట్రాక్టర్‌ను మక్కజొన్నలపై నుంచి తీసుకెళ్లడంతో లక్ష్మమ్మ, ఆమె కుమారుడు కంకట్ల శివకుమార్ ప్రశ్నించినట్లు తెలిపారు. దీంతో చందు తమను దూషిస్తూ చంపుతానని బెదిరించి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు పోలీసుల దరఖాస్తులు పేర్కొన్నారు.

కొద్దిసేపటి తర్వాత చందు బైక్‌పై తిరిగి వచ్చి తన వెంట తెచ్చుకున్న కత్తితో శివకుమార్‌పై దాడి చేసినట్లు తెలిపారు. ఈ దాడిలో శివకుమార్ కుడి భుజం, ఎడమ వైపు ప్రక్కటెముకల వద్ద గాయాలైనట్లు పేర్కొన్నారు. అక్కడే ఉన్న చాకలి హరికృష్ణ, కుమ్మరి రాఘవేందర్ గొడవను అడ్డుకునేందుకు ప్రయత్నించగా వారిపైనా కత్తితో దాడి చేసినట్లు తెలిపారు.

ఈ ఘటనలో హరికృష్ణ ముఖం ఎడమ వైపున, రాఘవేందర్ కుడి చేతిపై రక్తగాయాలైనట్లు బాధితురాలు పేర్కొన్నారు. ముగ్గురిపై కత్తితో దాడి చేసిన చందుపై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతూ బాధితురాలు పోలీసులను ఆశ్రయించినట్లు తెలిపారు. ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై వి.నరేందర్ తెలిపారు.

## పాత్రికేయులే ప్రగతికి వారధులు..

### సామాజిక సేవలోనూ భాగస్వాములు కావడం అభినందనీయం..

### షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్..

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30(వార్త వేదిక సూర్య ):**

పాత్రికేయులు తమ అక్షరాల ద్వారా సమాజాన్ని చైతన్యపరుస్తూ, ప్రగతికి వారధులుగా నిలుస్తున్నారని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అన్నారు. ఇప్పుడు సామాజిక సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములు కావడం అభినందనీయమని పేర్కొన్నారు.

షాద్‌నగర్ పట్టణంలోని సిండికేట్ కాలనీలో నిరుపేద పిల్లల కోసం నిర్మించనున్న పాఠశాల భవనానికి నిర్వహించిన భూమిపూజ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సమాజంలో జరుగుతున్న అక్రమాలను వెలుగులోకి తీసుకురావడంతో పాటు అభివృద్ధికి తమ అక్షరం ద్వారా పాత్రికేయులు చేస్తున్న సేవలను ఆయన ప్రశంసించారు. నిరుపేద పిల్లల కోసం పాత్రికేయులు రూ.3.50 లక్షల విరాళం అందించడం సంతోషకరమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమం తెలంగాణలో ఎక్కడా కనిపించదని, షాద్‌నగర్‌లోనే సాధ్యమైందని అన్నారు. గతంలో కళాశాల నిర్మాణానికి కూడా పాత్రికేయులు సహకరించారని, భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు.

**సొంత నిధులతో సేవ చేస్తున్న ఎమ్మెల్యే...**

పాత్రికేయుడు కేపీ మాట్లాడుతూ సాధారణంగా ఎమ్మెల్యేలు అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి నిధులు మంజూరయ్యే వరకు వేచి చూడాల్సి ఉంటుందని అన్నారు. అయితే అత్యవసర సందర్భాల్లో సొంత నిధులతో ప్రజలకు సేవ చేయడానికి ముందుకు వస్తున్న ఎమ్మెల్యేను తాను తొలిసారిగా చూస్తున్నానని పేర్కొన్నారు. విద్యాభివృద్ధికి శంకర్ ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని కొనియాడారు.

నిరుపేద పిల్లల చదువు కోసం పాఠశాల నిర్మాణానికి ప్రభుత్వ



నిధుల కోసం ఎదురుచూడకుండా, భవనాన్ని త్వరగా పూర్తి చేయాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే ముందుకు సాగడం అభినందనీయమన్నారు. షాద్‌నగర్‌కు ఇలాంటి ప్రజాప్రతినిధి ఉండటం గర్వకారణమని తెలిపారు.

**అక్షరానికి సారథిగా ఎమ్మెల్యే...**

సీనియర్ పాత్రికేయుడు లట్టుపల్లి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ అక్షరానికి సారథిగా, అభివృద్ధికి వారధిగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ముందుకు సాగుతున్న తీరు అభినందనీయమన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధిపై దృష్టి సారించడంతో పాటు ఫరూక్‌నగర్, మొగలిగిద్ద, నందిగామ తదితర ప్రాంతాల్లోని పాఠశాలలకు నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేపట్టారని తెలిపారు.

ప్రస్తుతం నిరుపేద పిల్లల కోసం పాఠశాల నిర్మాణానికి పూనుకోవడంతో పాటు పాత్రికేయులను కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేయడం సంతోషకరమన్నారు. పాఠశాల నిర్మాణానికి సహకరిస్తున్న ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## 54 మంది కార్మికులకు లేబర్ కార్డుల పంపిణీ..



### కార్మిక సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి..

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**

నవాబుపేట మండలం దయాపంతులపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో బుధవారం ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ, తెలంగాణ లేబర్ డిపార్ట్‌మెంట్ సహకారంతో 54 మంది కార్మికులకు లేబర్ కార్డులను పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ కోస్గి కలమ్మ, కుమార్ మాట్లాడుతూ భవన నిర్మాణం, ఇతర నిర్మాణ రంగాల్లో పనిచేస్తున్న కార్మికులందరూ తప్పనిసరిగా లేబర్ కార్డులు కలిగి ఉండాలని సూచించారు. కార్మికులకు ప్రభుత్వ గుర్తింపు కల్పించడంతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించేందుకు లేబర్ కార్డులు ఉపయోగపడతాయని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో కార్మికులకు వివిధ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు.

**కార్మికులకు పలు సంక్షేమ పథకాలు..**

లేబర్ కార్డు కలిగిన అర్హులైన కార్మికులకు ప్రమాద మరణం సంభవిస్తే రూ.10 లక్షల వరకు, సహజ మరణానికి రూ.2 లక్షల వరకు ఆర్థిక సహాయం అందే అవకాశం ఉందని తెలిపారు. వైకల్యానికి రూ.5 లక్షల వరకు, వివాహ కానుకగా రూ.30 వేలు, ప్రసూతి సహాయంగా రూ.30 వేలు, ఆసుపత్రిలో చేరిన సమయంలో రోజుకు రూ.300 చొప్పున హాస్పిటలైజేషన్ రిలీఫ్ వంటి ప్రయోజనాలు ఉన్నాయని వివరించారు. నమోదుకాని కార్మికుల మరణాలకు ప్రత్యేకంగా రూ.50 వేల సహాయం అందించే అవకాశం ఉందని తెలిపారు.

కార్మికులు తమ పేర్లను సంబంధిత విభాగంలో నమోదు చేసుకొని లేబర్ కార్డులను పొందాలని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి రామకాంత్ గౌడ్, ఆశ్రయ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధి ప్రవీణ్, ఫీల్డ్ సిబ్బంది శ్రీదేవి, ఎఫ్‌వో అమ్జద్ హుస్సేన్, కార్మికులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మహబూబ్‌నగర్

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలకు ఏర్పాట్లు..

### నవాబుపేట జెడ్పీహెచ్ఎస్‌లో తరగతి గదులను పరిశీలించిన అధికారులు..

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30(వార్త వేదిక సూర్య ):**



పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి అవసరమైన ఏర్పాట్లను అధికారులు ముమ్మరం చేస్తున్నారు. ఇందులో భాగంగా నవాబుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను తహసీల్దార్ సురేష్, మండల విద్యాశాఖాధికారి నాగ్య నాయక్ సందర్శించి తరగతి గదులను పరిశీలించారు.

ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు అనుకూలంగా ఉన్న తరగతి గదులు, విద్యుత్ సౌకర్యం, తాగునీరు, పారిశుద్ధ్యం, ఓటర్లకు అవసరమైన మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించారు. పోలింగ్ ప్రక్రియ సజావుగా సాగేందుకు అవసరమైన సౌకర్యాలను ముందుగానే గుర్తించి తగిన చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు.

ఎన్నికల నిబంధనలకు అనుగుణంగా పోలింగ్ కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని, ఓటర్లకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎన్నికల నిర్వహణలో సంబంధిత అధికారులు సమన్వయంతో పనిచేయాలని పేర్కొన్నారు.

## మిడ్జిల్‌లో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం..

### దేవుళ్లను రాజకీయాలకు ఉపయోగించొద్దు: బీజేపీ నేతల డిమాండ్..

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**



శ్రీరాముడు, పరమశివుడి విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మిడ్జిల్ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు ఆందోళన చేపట్టారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మండల బీజేపీ అధ్యక్షుడు నరేష్ నాయక్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు పల్లె తిరుపతి, బీజేపీ మండల అధ్యక్షుడు నరేష్ నాయక్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీరాముడు, పరమశివుడి మధ్య విభజన రేఖలు గీసేలా మాట్లాడటం సరికాదని అన్నారు. “శివుడు పేదల దేవుడు.. శ్రీరాముడు ఉన్నవాళ్ల దేవుడు” అంటూ సీఎం చేసిన వ్యాఖ్యలు హిందువుల మనోభావాలను దెబ్బతీసేలా ఉన్నాయని వారు ఆరోపించారు.

భగవంతుని సన్నిధిలో పేద, ధనిక అనే తేడాలు ఉండవని, భక్తి అనేది వ్యక్తిగత విశ్వాసానికి సంబంధించిన అంశమని పేర్కొన్నారు. కోట్లాది మంది హిందువులు శ్రీరాముడిని, పరమశివుడిని ఆరాధిస్తారని, దేవుళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం వర్గాలుగా విభజించేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు.

సమాజాన్ని ఏకం చేయాల్సిన బాధ్యత ముఖ్యమంత్రిపై ఉందని, ఉత్తర--దక్షిణ, రాముడు--శివుడు అంటూ విభజనకు దారితీసే వ్యాఖ్యలు చేయడం బాధ్యతారాహిత్యమని విమర్శించారు. సీఎం రేవంత్ రెడ్డి వెంటనే తెలంగాణ ప్రజలకు, హిందూ సమాజానికి బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు లాలు, కిసాన్ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు రామకృష్ణ, మండల యువమోర్చా అధ్యక్షుడు విష్ణు, మండల ప్రధాన కార్యదర్శులు వాసుదేవ్, శేఖర్, దేవేందర్, ఏబీవీపీ రామ్, గణేష్, నాగేష్, లింగమయ్య, నరేష్ చారి, అరవింద్, భీమయ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామసభల్లో వీబీ -జి అర్ ఏ ఎమ్ జి పనులకు ఆమోదం

### వీడియో కాన్ఫరెన్స్‌కు హాజరైన అధికారులు, సర్పంచులు

**మహబూబ్ నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్తా వేదిక సూర్య):**



నవాబుపేట మండల ఎంపీపీ కార్యాలయం లో బుధవారం పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌కు మండల అధికారులు, ప్రజాప్రతినిధులు హాజరయ్యారు.

ఎంపీడీవో జయరాం నాయక్ తో పాటు ఎంపీఓ, బద్రు నాయక్ మండలంలోని అన్ని గ్రామాల సర్పంచులు, ఏపీఓ, ఈసీ, పంచాయతీ కార్యదర్శులు (పీఎస్‌లు), టీఏలు, ఎఫ్ఏలు వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా అక్టోబర్ 2, 2026న నిర్వహించనున్న గ్రామసభల్లో వీబీ – జి అర్ ఏ ఎమ్ జి కు సంబంధించిన పనులను ఆమోదించే అంశంపై అధికారులకు పలు సూచనలు అందించినట్లు తెలిపారు. గ్రామసభల నిర్వహణ, పనుల ఎంపిక, ఆమోద ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టాలని సూచించారు.

## ఇల్లు కోసం.. ప్రజాభవన్ బాట!

### హామీలు నెరవేరకపోవడంతో జర్నలిస్టుల ఆందోళన..

### అక్టోబర్ 10న పాలమూరు నుంచి ప్రజాభవన్‌కు పాదయాత్ర

### అక్రిడిటేషన్లపై అక్టోబర్ 5న నిరసన..

### 6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా..

**మహబూబ్‌నగర్ బ్యూరో, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య ):**

ప్రజల సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లే జర్నలిస్టుల సొంతింటి కల మాత్రం ఇంకా నెరవేరలేదు. ఏళ్లుగా కొనసాగుతున్న జర్నలిస్టుల డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల సమస్యపై పలుమార్లు ఆందోళనలు, దీక్షలు చేపట్టినా పరిష్కారం లభించకపోవడంతో మరోసారి ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.

డబుల్ బెడ్‌రూమ్ ఇళ్ల కోసం గతంలో 18 రోజుల పాటు రిలే దీక్షలు నిర్వహించిన విషయాన్ని తెలంగాణ వర్కింగ్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ బండి విజయకుమార్, మంగళగిరి యాదగిరి గుర్తు చేశారు. అప్పట్లో సమస్యను పరిష్కరిస్తామని హామీలు ఇచ్చినా, ఇప్పటివరకు అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను అప్పగించలేదని వారు




తెలిపారు.

నిర్మాణాలు పూర్తయిన ఇళ్లకు సంబంధించి కేటాయింపులు, ఎన్ఓసీలు, పట్టాల ప్రక్రియ తదితర అంశాల్లో జాప్యం కొనసాగుతోందని సంఘం నాయకులు పేర్కొన్నారు. సమస్య పరిష్కారం కోసం ఎన్నిసార్లు అధికారులను కలిసినా స్పష్టమైన కార్యాచరణ కనిపించకపోవడంతో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు.

**అక్టోబర్ 10న పాదయాత్ర...**

జర్నలిస్టుల ఇళ్ల సమస్యను ప్రభుత్వం దృష్టికి మరోసారి తీసుకెళ్లేందుకు అక్టోబర్ 10న మహబూబ్‌నగర్ నుంచి ప్రజాభవన్ వరకు పాదయాత్ర నిర్వహించనున్నట్లు ఫెడరేషన్ నాయకులు ప్రకటించారు. ఇళ్లతో పాటు జర్నలిస్టులకు సంబంధించిన ఇతర సంక్షేమ సమస్యల పరిష్కారాన్ని కూడా కోరుతూ ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వెల్లడించారు.

**అక్రిడిటేషన్ల కోసం నిరసన...**

అర్హత ఉన్నప్పటికీ అక్రిడిటేషన్ల మంజూరులో జాప్యం జరుగుతోందని ఆరోపిస్తూ అక్టోబర్ 5న డీపీఆర్వో కార్యాలయం ఎదుట నిరసన చేపట్టనున్నట్లు జిల్లా కమిటీ తెలిపింది. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని డిమాండ్ చేసింది.

**6న తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా...**

జర్నలిస్టుల ఇళ్ల సమస్యపై అక్టోబర్ 6న అర్బన్ మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించనున్నట్లు నాయకులు తెలిపారు. ప్రజల సమస్యలను ప్రతిరోజూ అధికారుల ముందుకు తీసుకెళ్లే జర్నలిస్టుల సమస్యల పరిష్కారంలోనూ ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.

ఇళ్ల సమస్యకు సంబంధించి ఇప్పటివరకు ఇచ్చిన హామీలను అమలు చేసి, అర్హులైన జర్నలిస్టులకు ఇళ్లను అందించాలని ఫెడరేషన్ నాయకులు డిమాండ్ చేశారు. ఇకపై హామీల కంటే కార్యాచరణే కావాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గండీటి నరసింహ, జిల్లా కార్యదర్శి మెలకలపల్లి గోపాల్ మహారాజ్, జాతీయ కమిటీ సభ్యులు పసుపుల శ్రీనివాస్, ఎం.డి. మోయిజ్, జిల్లా సహాయ కార్యదర్శి కోడి సుకుమార్, సీనియర్ జర్నలిస్ట్ ఎం.ఎస్. గౌడ్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్.కే. శ్రీనివాస్, ఎం. దాసు, వేణుగోపాల్ గౌడ్, శ్యాముల్ సుందరాచారి, రామకృష్ణ, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి లింగగళ్ల నరసింహులు, సమీ, అప్రోజ్ తదితరులు పాల్గొన్నారు.

# అట్టహాసంగా 70వ ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి కబడ్డీ పోటీలు

**- పోటీలను ప్రారంభించిన ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య**

**- హోరాహోరీగా తలపడిన క్రీడాకారులు.. జిల్లా జట్టుకు ఎంపిక**

**- క్రీడలతోనే విద్యార్థుల సమగ్ర అభివృద్ధి ఎమ్మెల్యే**

**మోటకొండూరు, సెప్టెంబర్ 30 (వార్త వేధిక సూర్య):-**

యాదాద్రి భువనగిరి జిల్లా ఎస్‌జీఎఫ్ ఆధ్వర్యంలో మోటకొండూరు మండలం మాటూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 70వ ఎస్‌జీఎఫ్ అండర్-14 బాలబాలికల జిల్లా స్థాయి కబడ్డీ టోర్నమెంట్, ఎంపిక పోటీలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకాంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ క్రీడా సంబురాలను రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై లాంఛనంగా ప్రారంభించారు. జిల్లాలోని వివిధ మండలాల నుంచి తరలివచ్చిన బాలబాలికల జట్లు ఈ పోటీల్లో ఉత్సాహంగా పాల్గొన్నాయి. క్రీడాకారుల పోరాటపటిమ, వేగం, వ్యూహరచన ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా నిర్వహించిన సెలెక్షన్స్‌లో క్రీడాకారుల ప్రతిభ, ఫిట్‌నెస్, నైపుణ్యం, క్రమశిక్షణ, జట్టు సమన్వయం తదితర అంశాలను పరిగణనలోకి తీసుకుని అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారిని జిల్లా జట్లకు ఎంపిక చేశారు. వీరంతా తదుపరి స్థాయి పోటీల్లో జిల్లా కీర్తిని చాటాలని నిర్వాహకులు ఆకాంక్షిం చారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ.. క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, జట్టు స్ఫూర్తిని పెంపొందిస్తాయన్నారు. గెలుపోటములను సమానంగా స్వీకరించే ధైర్యం ఆటలతోనే వస్తుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికితీసేందుకు ఇలాంటి ఎస్‌జీఎఫ్ పోటీలు గొప్ప వేదికగా నిలుస్తున్నాయని ఆయన కొనియాడారు. ముగింపు



కార్యక్రమంలో విజేతలు, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు బహుమతులు, ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీఈఓ బొల్లారం భిక్షపతి, ఎస్‌జీఎఫ్ జిల్లా కార్యదర్శి కె. దశరథ్ రెడ్డి, ఎంఈఓ రఘురాం రెడ్డి, ఎస్సై కుమార స్వామి, మాటూరు సర్పంచ్ జెన్నే సిద్ధులు, తుమ్మల కీర్తివర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య మహేందర్ రెడ్డి, వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధార్ గౌడ్, వంగపల్లి పిఎసిఎస్ చైర్మన్ నిమ్మ నిసుబ్రమణ్యం, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బాస్కరుణీ రఘునాథరాజు, ఆర్గనైజింగ్ సెక్రటరీ నాతి మల్లేష్ ,ఉప సర్పంచ్ బైరపాక రాములు,పీఈటీలు, పీడీలు, ఉపాధ్యాయులు, రిఫరీలు, వైద్య, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



యాదాద్రి భువనగిరి

# యాంటీబయాటిక్స్ వినియోగంపై అవగాహనకు ఫార్మసీ విద్యార్థుల ర్యాలీ

**"సురక్షిత ఔషధ వినియోగం ఆరోగ్యకర సమాజానికి పునాది"**




**అనాజ్‌పూర్, వార్త వేదిక సూర్య :**

ప్రపంచ ఫార్మసిస్టుల దినోత్సవం--2026 సందర్భంగా కె.వి.కె. కాలేజ్ ఆఫ్ ఫార్మసీ ఆధ్వర్యంలో అనాజ్‌పూర్ గ్రామ వీధుల్లో "యాంటీమైక్రోబియల్ నిరోధకతను ఎదుర్కొందాం" అనే సందేశంతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రజల్లో ఔషధాల సురక్షిత వినియోగంపై అవగాహన పెంపొందించేందుకు ఫార్మసీ విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని కళాశాల డైరెక్టర్ సతీష్ కడియాల గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు, ఫార్మసీ సిబ్బంది ప్రజలకు యాంటీబయాటిక్స్‌ను వైద్యుల సలహాతో మాత్రమే ఉపయోగించాలని, అవసరం లేకుండా లేదా తప్పుగా వినియోగించకూడదని వివరించారు. యాంటీబయాటిక్స్ దుర్వినియోగం వల్ల కలిగే సమస్యలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్, ప్రొఫెసర్ డా. పి. గణేష్ కుమార్ మాట్లాడుతూ ఫార్మసీ విద్యార్థులు ఔషధాలపై విద్యను అభ్యసించడంతో పాటు ప్రజారోగ్య పరిరక్షణలో తమ సామాజిక బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని కార్యక్రమ ఇన్‌చార్జిలు యం. శ్రవణి, బి. రాధిక సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో డా. ఎ. సతీష్ చంద్ర, డా. వై. శెట్టికల్లు, డా. సంపత్ కుమార్, డా. షాహీన్ సుల్తానాతో పాటు ఇతర అధ్యాపకులు, సిబ్బంది చురుకుగా పాల్గొన్నారు.కె.వి.కె. విద్యార్థి మండలి సభ్యులు, ఫార్మసీ విద్యార్థులు వివిధ అవగాహన సందేశాలతో కూడిన ప్లకార్డులను ప్రదర్శిస్తూ అనాజ్‌పూర్ పరిసర ప్రాంతాల్లో ప్రజలను చైతన్యపరిచారు.

# సమాజ నిర్మాణంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర

**మోటకొండూరులో ఘనంగా ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం**

**పాల్గొన్న ఎంపీడీవో, తాహాశిల్దార్ , ఎస్సై తదితరులు**



**మోటకొండూరు, సెప్టెంబర్ 30 (వార్త వేధిక సూర్య):-**

ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని స్థానిక ఎంఆర్‌సీ భవనంలో ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మాన కార్యక్రమం ఘనంగా జరిగింది. మండల విద్యాధికారి కె. రఘురాం రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు అధికారులు, ప్రజాప్రతినిధులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎంపీడీవో ఇందిర, తహశీల్దార్ రాజేంద్ర ప్రసాద్, స్థానిక ఎస్సై కుమారస్వామి యాదవ్ మాట్లాడుతూ.. సమాజంలో ఉపాధ్యాయుల సేవలు ఎంతో ఉన్నతమైనవని కొనియాడారు. విద్యార్థులు జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవడంలో గురువులు చూపే కృషి, పట్టుదల ఎంతో సహాయపడతాయని తెలిపారు. ఈ సందర్భంగా వారు తమ పాఠశాల నాటి మధుర జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. అనంతరం ఎంపిక చేసిన మండల ఉత్తమ ఉపాధ్యాయులను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సీఎంఓ లింగారెడ్డి, ప్లానింగ్ కోఆర్డినేటర్ శ్రీహరి అయ్యంగార్, యాదాద్రి భువనగిరి జిల్లా సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొప్పుల వెంకట్ రెడ్డి, మోటకొండూరు సర్పంచ్ భూమండ్ల జయమ్మ శ్రీనివాస్, ఉప సర్పంచ్ నికిత మహేందర్, ఏఏపీసీ చైర్‌పర్సన్ వంగపల్లి సిద్ధమ్మ, వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో కూలీలతో ఎక్కువ పనులు చేపట్టాలి

**జలసిరి పనులకు ప్రాధాన్యమివ్వాలి : మంత్రి సీతక్క**



**రామన్నపేట. సెప్టెంబర్ 30 (సూర్య వార్తా వేదిక) :** గ్రామాల్లో ప్రస్తుతం ఎక్కువ మంది కూలీలకు ఉపాధి కల్పించేలా పనులు చేపట్టాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క సూచించారు. జలసిరి పనులను విస్తృతంగా చేపట్టి గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయాలని అధికారులకు, ప్రజాప్రతినిధులకు సూచించారు. బుధవారం రామన్నపేట రైతు వేదిక నుంచి పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కొనసాగుతున్న పనులు, కూలీలకు కల్పిస్తున్న ఉపాధి, చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై ఆమె సమీక్షించారు. గ్రామాల్లో ఎక్కువ మంది కూలీలకు పనులు లభించేలా పనులను ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని సూచించారు. ముఖ్యంగా జలసిరి పనులకు అధిక ప్రాధాన్యం ఇవ్వడంతోపాటు, గ్రామీణ ప్రాంతాల్లో అవసరమైన పనులను గుర్తించి వేగంగా ప్రారంభించాలని ఆదేశించారు. పనుల అమలులో క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు.వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీడీఓ రాములు, ఎంపీవో రఫీ, ఏపీవో వెంకన్నతోపాటు అన్ని గ్రామాల సర్పంచ్‌లు, టెక్నికల్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# ఓపెన్ జిమ్ చుట్టూ ఫెన్సింగ్ పనులకు శ్రీకారం

**- పిల్లల భద్రత, సంరక్షణకు ప్రాధాన్యం.. రూ.2 లక్షల మున్సిపల్ నిధులతో పనులు**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 30 వార్త వేదిక సూర్య :** భువనగిరి మున్సిపాలిటీ 23వ వార్డు ఇందిరానగర్‌లోని ఓపెన్ జిమ్ వద్ద ఫెన్సింగ్ పనులకు శ్రీకారం చుట్టారు. మున్సిపల్ సాధారణ నిధుల నుంచి రూ.2 లక్షలు కేటాయించి ఓపెన్ జిమ్ చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటు చేయనున్నారు.

స్థానిక కౌన్సిలర్ బర్రె పూజిత-జహంగీర్, మాజీ మున్సిపల్ చైర్మన్ కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఓపెన్ జిమ్ పరిసరాల్లో చిన్నారులు, స్థానిక ప్రజలకు ఇబ్బందులు లేకుండా, పిల్లల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఫెన్సింగ్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు.వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు కృషి చేస్తామని కౌన్సిలర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో స్థానికులు, నాయకులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి పోటీల్లో చాడ విద్యార్థుల సత్తా




**మోటకొండూరు, సెప్టెంబర్ 30 (వార్త వేధిక సూర్య):-**

యాదాద్రి భువనగిరి జిల్లాస్థాయిలో నిర్వహించిన పీఎంశ్రీ పాఠశాలల క్విజ్, మాక్ పార్లమెంట్ పోటీల్లో మండలంలోని చాడ పీఎంశ్రీ ఎంపీపీఎస్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచారు. బుధవారం జరిగిన క్విజ్ పోటీలో 5వ తరగతి విద్యార్థులు భవ్యశ్రీ, తనుశ్రీ, శీలాదిత్య ప్రథమ స్థానం సాధించగా, మాక్ పార్లమెంట్ పోటీలో గుర్రాల ఉమేష్ తృతీయ స్థానంలో నిలిచినట్లు ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి తెలిపారు.విద్యార్థులు జిల్లాస్థాయిలో ప్రతిభ చాటడం పట్ల జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) హర్షం వ్యక్తం చేశారు. ఈ విజయంలో విద్యార్థులకు వెన్నంటి ఉండి మార్గనిర్దేశం చేసిన ఉపాధ్యాయురాలు ప్రమోదినిని, గెలుపొందిన విద్యార్థులను, పాఠశాల ఉపాధ్యాయ బృందాన్ని డీఈఓ ఎంఈఓ, ఉపాధ్యాయులు, గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీను ప్రత్యేకంగా అభినందించారు. పాఠశాల విద్యార్థులు బహుమతులు సాధించడం పట్ల తోటి విద్యార్థులు, గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

# ఘనంగా బతుకమ్మ చీరల పంపిణీ

**- ఆడపడుచులకు సొంత నిధులతో చీరలు అందజేసిన కౌన్సిలర్ హేమలత జగన్మోహన్**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 30, వార్త వేదిక సూర్య :** బతుకమ్మ పండుగను పురస్కరించుకుని భువనగిరి మున్సిపాలిటీ 20వ వార్డులో ఆడపడుచులకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వార్డు కౌన్సిలర్ హేమలత జగన్మోహన్ తన సొంత నిధులతో మహిళలకు చీరలను అందజేశారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ హేమలత జగన్మోహన్ మాట్లాడుతూ.. బతుకమ్మ పండుగ సందర్భంగా వార్డులోని మహిళలకు తనవంతు సహకారంగా చీరలు అందజేయడం ఆనందంగా ఉందన్నారు. మహిళలు సంతోషంగా, కుటుంబ సభ్యులతో కలిసి పండుగను జరుపుకోవాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు.కార్యక్రమానికి సహకరించిన మాజీ మున్సిపల్ కో-ఆప్షన్ సభ్యురాలు ముల్తానిషాకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే కార్యక్రమం విజయవంతం కావడానికి తన వెన్నంటే ఉండి ఏర్పాట్లలో సహకరించిన వెలిగి సురేందర్, నరాల ఎట్టయ్య, చాగంటి సురేష్, పల్లెపాటి రామాంజనేయులు తదితరులకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. వార్డులో బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించేందుకు అందరూ సమన్వయంతో పనిచేస్తున్నారని, రానున్న రోజుల్లోనూ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తానని కౌన్సిలర్ హేమలత జగన్మోహన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, స్థానిక మహిళలు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

**- భువనగిరి 12వ వార్డులో లబ్ధిదారులకు రూ.1.18 లక్షల ఆర్థిక సాయం**



**భువనగిరి టౌన్, సెప్టెంబర్ 30 , వార్త వేదిక సూర్య**

భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు భువనగిరి పట్టణం 12వ వార్డుకు చెందిన ఇద్దరు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను బుధవారం అందజేశారు. 12వ వార్డు కౌన్సిలర్ తోటకూరి విజయలక్ష్మి వెంకటేష్ యాదవ్ లబ్ధిదారులకు చెక్కులను అందించారు.ఈ సందర్భంగా శివకోటి శ్రీనివాస్‌కు రూ.60,000, పబ్బల మాధురికి రూ.58,000 విలువైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. ప్రభుత్వం అందిస్తున్న సీఎం రిలీఫ్ ఫండ్ పథకం ద్వారా ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న కుటుంబాలకు కొంతమేరకు ఉపశమనం లభిస్తుందని నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పడిగం శ్రీనివాస్, నోముల తరుణ్, కమల్ రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిది

**- మండల ఉత్తమ ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం**

**- మండల విద్యాధికారి సబిత**



**తుంగతుర్తి, సెప్టెంబర్ 30 (వార్త వేదిక సూర్య):** విద్యారంగంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని మండల విద్యాధికారి ఎన్.సబిత అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో ఏర్పాటు చేసిన మండల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మాన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ.. విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల కృషి మరువలేనిదని కొనియాడారు. సమాజంలో ఉపాధ్యాయుల పాత్ర కీలకమని గుర్తు చేశారు. అనంతరం ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపికైన 12 మంది ఉపాధ్యాయులకు మండల ఉత్తమ ఉపాధ్యాయ పురస్కార పత్రాన్ని అందజేసి పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందుకున్న వారిలో ఉపాధ్యాయులు కె.రాజ వర్ధన్ రెడ్డి, కే.రాములు, జి. నరసింహారెడ్డి, యూ. ఉమేష్, కె.నర్సయ్య, జే.ఉష, జి.నాగరాజు, బి.ప్రియాంక, ఎం.యాదగిరి, డి.వనజ, ఎస్.రామయ్య, ఎస్.క్రాంతి కుమార్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో అడ్డగూడూరు జెడ్పీహెచ్ఎస్ ప్రధానోపాధ్యాయులు వెంకటాద్రి, ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# విశ్వవిద్యాలయాల్లో ఎస్ఎఫ్ఐదే విజయబావుటా

**- నూతన విద్యా విధానాన్ని తక్షణమే రద్దు చేయాలి**

**- హెచ్‌సీయూ ఎన్నికల్లో గెలుపుపై భువనగిరిలో ఎస్ఎఫ్ఐ సంబరాలు**

**యాదాద్రి భువనగిరి/వార్త వేదిక సూర్య :-** దేశవ్యాప్తంగా ఉన్న విశ్వవిద్యాలయాల్లో ఎస్ఎఫ్ఐ విజయఢంకా మోగిస్తోందని, క్యాంపస్‌లలో మతోన్మాద శక్తులకు చోటు లేదని ఎస్ఎఫ్ఐ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి లావుడియ రాజు అన్నారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థి సంఘం ఎన్నికల్లో ఎస్ఎఫ్ఐ కూటమి ఘన విజయం సాధించినందుకు బుధవారం భువనగిరి పట్టణంలో భారీ విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ప్రిన్స్ చౌరస్తా వద్ద టపాకాయలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు,లావుడియ రాజు మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా యూనివర్సిటీ ఎన్నికల్లో విద్యార్థులు ఎస్ఎఫ్ఐ కూటమిని బలపరుస్తున్నారని, తద్వారా




మతతత్వ శక్తులకు అడ్డుకట్ట వేస్తున్నారని పేర్కొన్నారు. హెచ్‌సీయూ అధ్యక్షుడిగా పోటీ చేసిన దిల్సేదా తన సమీప ఏబీవీపీ అభ్యర్థిపై 400 ఓట్ల మెజారిటీతో గెలుపొందడం హర్షణీయమన్నారు. హెచ్‌సీయూలో గెలుపొందిన ఎస్ఎఫ్ఐ కూటమికి జిల్లా కమిటీ తరఫున ప్రత్యేక అభినందనలు తెలిపారు. బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విశ్వవిద్యాలయాల్లో దాడులు విపరీతంగా పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. విద్యావ్యవస్థలో కాషాయీకరణ, మతతత్వాన్ని చొప్పించేందుకే కేంద్రం నూతన విద్యా విధానాన్ని తీసుకువచ్చిందని విమర్శించారు. తక్షణమే విద్యా రంగంలో ఉన్న సమస్యలను పరిష్కరించి, నూతన విద్యా విధానాన్ని రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఇందు రాణి, జిల్లా సహాయ కార్యదర్శులు పుట్టల ఉదయ్, ధరావత్ జగన్, జిల్లా కమిటీ సభ్యురాలు ప్రసన్న, నాయకులు సన్నీ, ఉదయ్, వరుణ్, తేజ, భాను తదితరులు పాల్గొన్నారు.

